# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక





సంపుటి :12 సంచిక :347 గురువారం 20-8-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## జమ్మూ-కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే



- అమెరికన్లకు ప్రయాణ అడ్వైజరీని పునఃసమీక్షిస్తాం
- భద్రత కల్పనలో కేంద్రం, స్థానిక ప్రభుత్వం భేష్
- అమెరికా రాయబారి సెర్గియో గోర్ వ్యాఖ్య
- జమ్మూ-కాశ్మీర్, లడఖ్‌లలో గోర్ రెండు రోజుల పర్యటన

02

అమెరికా రాయబారి సెర్గియో గోర్ చేసిన వ్యాఖ్యలు జమ్మూ-కాశ్మీర్ విషయంలో భారత్ వైఖరికి అంతర్జాతీయ స్థాయిలో మరింత బలం చేకూర్చాయి. కాశ్మీర్ భారతదేశానికి విడదీయరాని భాగమని స్పష్టం చేసిన ఆయన, లోయలో భద్రతా పరిస్థితులు గణనీయంగా మెరుగుపడ్డాయని కొనియాడారు. కేంద్ర, స్థానిక ప్రభుత్వాల చర్యలను ప్రశంసిస్తూ అమెరికా ప్రయాణ అడ్వైజరీని పునఃసమీక్షించే అవకాశాన్ని సూచించారు. కాశ్మీర్ అందాలు, శాంతి భద్రతలపై వ్యక్తం చేసిన విశ్వాసం భారత్ సాధించిన పురోగతికి అంతర్జాతీయ గుర్తింపుగా భావిస్తున్నారు.



02

## ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసిన భార్య, సోదరి..

- తొమ్మిది నెలల తర్వాత ఇమ్రాన్‌ను కలిసిన కుటుంబ సభ్యులు
- అడియాలా జైలులో భార్య, సోదరికి అనుమతి
- ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన బుష్రా బిబి
- ఇమ్రాన్ అనారోగ్యంపై కొనసాగిన ఆందోళనలు
- కుటుంబ సభ్యుల భేటీకి సుప్రీంకోర్టు ఆదేశాలు
- వారానికోసారి కలిసేందుకు కోర్టు అనుమతి
- ఫోన్ ద్వారా సంప్రదింపులకూ గ్రీన్‌సిగ్నల్
- ఆస్పత్రికి తరలించాలని పాక్ సుప్రీంకోర్టు సూచన
- జైలు అధికారులతో చికిత్స అంశంపై చర్చ
- ఈ ఏడాదిలో తొలిసారి కుటుంబ సభ్యుల భేటీ



## విదేశాలకు వెళ్లిన సీఎం

- 11 రోజుల పాటు పర్యటన
- యూకే, యూఎస్‌లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు
- అధికారికంగా పలు సమావేశాలు.. విశ్వ విద్యాలయాల్లో భేటీలు

న్యూఢిల్లీ :ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) : ముఖ్యమంత్రి రేవంత్ విదేశీ పర్యటన ఖరారైంది. బుధవారం ఢిల్లీలో జ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మావేశానికి హాజరైనా సాయంత్రం బ్రిటన్ పర్యటనకు వెళ్లారు మొత్తం 11 రోజుల పాటు సాగే ఈ పర్యటనలో అధికారికంగా పలు సమావేశాలు.. విశ్వ విద్యాలయాల్లో భేటీలు జరగనున్నాయి. ఈ పర్యటనలో భాగంగా యూకే, యూఎస్ లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, పలువురు ఉన్నతాధికారులు కూడా సీఎం తో పాటు వెళ్తున్నారు. 11 రోజుల పర్యటన అనంతరం ఈనెల 30న వారు హైదరాబాద్‌కు

-మిగతా 2 లో

# బ్యాంకులే రైతుల వద్దకెళ్లాలి

### సకాలంలో రుణాలు అందించాలి

- సకాలంలో రుణాలివ్వడమే బ్యాంకుల ప్రధాన బాధ్యత
- రుణాలతో పాటు రైతు ఆదాయం పెరిగేలా చర్యలు
- తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలకు బ్యాంకింగ్ రంగం భాగస్వామ్యం
- క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలకు ప్రత్యేక రుణ వ్యూహాలు
- వ్యవసాయం, ఎంఎస్‌ఎంఈలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి
- రుణ మంజూరులో జాప్యం లేకుండా కాలపరిమితి నిర్దేశించాలి
- రూ.52,337 కోట్ల వ్యవసాయ రుణాల పంపిణీ అభినందనీయం
- పూచీకత్తు పేరుతో చిన్న వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దు
- మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యానికి బ్యాంకుల సహకారం కీలకం
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్
బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లి వారి అవసరాలేంటో తెలుసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రంలో ప్రతి రైతుకూ సకాలంలో రుణాలను అందించాలని సూచించారు. రుణంతోపాటు రైతు ఆదాయమూ పెరిగేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్యూర్, ప్యూర్, రేర్‌కు అనుగుణంగా బ్యాంకులు వ్యూహాలను రూపొందించాలని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో 50వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం (ఎస్ఎల్‌బీసీ) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

-మిగతా 2 లో






02

## యూఏఈపై ఇరాన్ మిస్సైల్ దాడి..


- ఇరాన్‌తో అన్ని వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు రద్దు
- మిస్సైల్ దాడుల ఆరోపణల నేపథ్యంలో కీలక నిర్ణయం
- షిప్పింగ్ మార్గాలే లక్ష్యంగా దాడులంటూ ఆరోపణ
- సరిహద్దు జలాల్లో పడిన క్షిపణితో ఆందోళన
- ఆరోపణలను ఖండించిన ఇరాన్ విదేశాంగ శాఖ
- ప్రాంతీయ భద్రతకు ముప్పుగా మారుతున్న ఉద్రిక్తతలు
- యూఏఈ ప్రజలకు ఎమర్జెన్సీ అలర్ట్ జారీ
- మిస్సైల్ ముప్పుపై అప్రమత్తమైన గల్ఫ్ దేశాలు
- జలసంధి నియంత్రణపై ఇరాన్, అమెరికా భిన్న వాదనలు

## ఎన్నికలకు సిద్ధంకండి..

- గెలుపే లక్ష్యంగా పని చేయండి
- రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా



02



02

## తెలంగాణ బీజేపీ నేతల మధ్య వర్గపోరు

- ఢిల్లీకి వెళ్లి ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకునే సంస్కృతి పెరిగింది
- జాతీయ కార్యవర్గంలో రాష్ట్ర నేతలకు చోటు లేకపోవడంపై స్పందన
- 'తెలంగాణ నేతలు మారరు' అనే భావనకు అధిష్టానం వచ్చి ఉండొచ్చు
- నేతల మధ్య విభేదాలే అవకాశాలను దూరం చేస్తున్నాయన్న రాజాసింగ్
- స్వప్రయోజనాలు వీడి ఐక్యంగా పనిచేయాలని పిలుపు
- బెంగాల్ తరహాలో పోరాడితేనే అధికారంలోకి రావొచ్చని వ్యాఖ్య
- ఐకమత్యమే పార్టీ బలోపేతానికి మార్గమన్న ఎమ్మెల్యే
- గుర్తింపు, పదవులు కావాలంటే సమష్టి కృషి అవసరం
- అంతర్గత విభేదాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన




## సింగరేణిలో మెడికల్ బోర్డు పునరుద్ధరించాలి

- సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలపై కవిత డిమాండ్
- అన్‌ఫిట్ అభ్యర్థులకు ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలి
- నెలరోజులకే పరిమితం చేయడం సరికాదన్న బీఆర్ఎస్ నేత
- అలియాస్ పేర్ల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి
- కార్మికుల హక్కుల విషయంలో కూనంనేనిపై విమర్శలు
- నిరాహార దీక్ష విరమింపజేసి ఏ హామీ ఇచ్చారంటూ ప్రశ్న
- ఉద్యోగాల విషయంలో ద్వంద్వ వైఖరి వద్దన్న కవిత
- బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు
- హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసిన కవిత

హైదరాబాద్ ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) : సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న 2 వేల మందిని అన్ ఫిట్ చేయాలని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఈ అంశానికి సంబంధించి హెచ్ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్, మాజీ మంత్రి బోడ జనార్ధన్ తో కలిసి బుధవారం వీడియో మెసేజ్ విడుదల చేశారు. మెడికల్ బోర్డు పెట్టాలని

-మిగతా 2 లో



## పరిస్థితి మరింత దిగజారింది

- మోడీ ప్రభుత్వాన్ని ఇంకా నమ్మొచ్చా?
- ఆగ్రహంతో దేశ యువత
- అయోధ్య విరాళాల చోరీపై ప్రధాని సమాధానం చెప్పాలి
- సరిహద్దుల్లో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రజలకు పారదర్శకత అవసరం
- సీడబ్ల్యూసీ భేటీలో మల్లికార్జున ఖర్గే ఎన్నికలు జరిగే ఏడు రాష్ట్రాల గురించి చర్చ

న్యూఢిల్లీ ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) : ”విద్య, రామాలయ విరాళాలు చోరీ, జాతీయ భద్రత వంటి విషయాలలో మోడీ ప్రభుత్వాన్ని ఇంకా విశ్వసించవచ్చా?” అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. బుధవారం నాడిక్కడ ఇందిరా భవన్‌లో మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరిగింది. మరోవైపు వచ్చే ఏడాది ఏడు

-మిగతా 2 లో

# సీఎం ఇంటిని ముట్టడిస్తాం

**నిషేధిత జాబితాలోని భూములను తొలగించాలి**

- రేవంత్‌రెడ్డి, పొంగులేటికి రియల్ ఎస్టేట్ తెలిస్తే మాకు పోరాటాలు తెలుసు
- బాధితుల రక్షణకు లీగల్ సెల్ ఏర్పాటు
- కమీషన్లు, సెటిల్‌మెంట్ల కోసమే 22ఏ
- మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలి
- మాజీమంత్రి హరీశ్‌రావు డిమాండ్

– హైదరాబాద్ ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలియకుండానే 22ఏ అమల్లోకి వచ్చిందా?అని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు ప్రశ్నించారు. అధికారులు నిర్ణయం తీసుకుని ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి ఇబ్బందులకు గురిచేసే అవకాశముందా?అని అడిగారు. ఒకటి, రెండు రోజులు వేచిచూస్తామనీ, ప్రభుత్వం స్పందించి 22ఏపై నిర్ణయం తీసుకోకుంటే బాధితులతో కలిసి పెద్దఎత్తున సీఎం ఇల్లు ముట్టడికి సిద్ధమవుతామని హెచ్చరించారు.

-మిగతా 2 లో



# జమ్మూ-కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే

**-అమెరికన్లకు ప్రయాణ అడ్వైజరీని పునఃసమీక్షిస్తాం**
**-భద్రత కల్పనలో కేంద్రం, స్థానిక ప్రభుత్వం భేష్**
**-అమెరికా రాయబారి సెర్గియో గోర్ వ్యాఖ్య**
**-జమ్మూ-కాశ్మీర్, లడఖ్‌లలో గోర్ రెండు రోజుల పర్యటన**



శ్రీనగర్:
జమ్మూ-కాశ్మీర్ పైన భారత్ స్థిరమైన వైఖరికి పెద్ద మద్దతు ఇస్తూ, ఇది భారత్‌కు ముఖ్యమైన అంతర్భాగమని అమెరికా రాయబారి సెర్గియో గోర్ పేర్కొన్నారు. జమ్మూ-కాశ్మీర్, లడఖ్‌లకు రెండు రోజుల పర్యటన కోసం బుధవారం శ్రీనగర్ చేరుకున్న తర్వాత ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాశ్మీర్ భారతదేశం ముఖ్యమైన భాగం. నేను ఈ ప్రాంతాన్ని మొదటిసారి సందర్శిస్తున్నాను. ఇది అత్యంత అందమైన ప్రదేశం.మా సమావేశం చాలా స్నేహపూర్వకంగా జరిగింది. మేము మా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఆశిస్తున్నాము అని గోర్ చెప్పారు. గత సంవత్సరం జరిగిన ఆపరేషన్ సింధూర్ తర్వాత కాశ్మీర్ కు వచ్చిన మొదటి అమెరికా అత్యున్నత దౌత్యవేత్తగా ఆయన నిలిచారు. ఆయన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు దక్షిణ, మధ్య ఆసియా ప్రత్యేక ప్రతినిధిగా కూడా పనిచేస్తున్నారు. గోర్ అత్యంత ముఖ్యమైన వ్యాఖ్యలలో ఒకటి ఈ ప్రాంతం కోసం అమెరికా ప్రయాణ అడ్వైజరీపై వచ్చింది. వాషింగ్టన్ తన ప్రయాణ హెచ్చరికలను క్రమం తప్పకుండా సమీక్షిస్తుందని గోర్ చెప్పారు. జమ్మూ-కాశ్మీర్ కోసం ఉన్న అడ్వైజరీని పునఃపరిశీలించవచ్చని సూచించారు. కాశ్మీర్ లోయలో మెరుగుపడుతున్న భద్రతా పరిస్థితిని ప్రశంసిస్తూ అమెరికా పౌరులకు జారీ చేసిన సలహా పునఃసమీక్షపై ఏ పెద్ద ప్రకటన చేయలేనని అయితే అమెరికా ప్రభుత్వం దానిని పరిశీలించవచ్చని గోర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, స్థానిక ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని మరింత సురక్షితంగా ఉంచడానికి, భద్రతను పెంచడానికి అద్భుతమైన చర్యలు తీసుకున్నాయని మేము నమ్ముతున్నాము. అందువల్ల అమెరికా సిఫార్సు చేసిన ప్రయాణ హెచ్చరిక స్థాయిని తగ్గించాలా వద్దా అని మేము పరిశీలిస్తాము అని ఆయన అన్నారు. ఇది అందమైన ప్రాంతం. చాలా మంది అమెరికన్లు ఇక్కడకు వచ్చి దాని అందాన్ని చూసి ఆనందిస్తారని నేను అనుకుంటున్నాను అని ఆయన అన్నారు.

# విదేశాలకు వెళ్లిన సీఎం

మొదటి తరువాయి

చేరుకుంటారు. యూకే పర్యటనలో భాగంగా ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ మరియు లండన్ యూనివర్సిటీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. అలాగే, ప్రసిద్ధ బ్లావత్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శించడంతో పాటు, ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్‌కు హాజరవుతారు.

వరుస సమావేశాలు.. నిర్ణయాలు

ఈ నెల 23న ఆగస్టు 23న ఆయన అమెరికాకు పయనం కానున్నారు. అమెరికాలో హార్వర్డ్, ఎంఐటీ క్యాంపస్‌ల సందర్శన అమెరికాలో తన పర్యటనలో భాగంగా బోస్టన్ లోని ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ మరియు ఎంఐటీ క్యాంపస్‌లను సీఎం సందర్శిస్తారు. అంతేకాకుండా, నార్త్ ఈస్టర్న్ మరియు వర్జీనియా టెక్ యూనివర్సిటీల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్‌లో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఏర్పాటు చేసే ప్రత్యేక 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో ప్రవాస భారతీయులను కలుసుకుంటారు. ఈ విదేశీ పర్యటనలో అత్యంత కీలకమైన ఘట్టంగా ఆగస్టు 27, 28 తేదీల్లో గ్లోబల్ సీఈఓలు, వెంచర్ క్యాపిటలిస్టులు మరియు బహుళజాతి సంస్థల అధిపతులతో పారిశ్రామిక రౌండ్‌టేబుల్ సమావేశాలు జరగనున్నాయి. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు మరియు మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో భారీ పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా సీఎం ఈ చర్చలు నిర్వహించనున్నారు.

# ఎన్నికలకు సిద్ధంకండి..

**-గెలుపే లక్ష్యంగా పని చేయండి**
**- రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ**
**- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది**
**- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా**

**అమరావతి**



కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలలో ప్రజల ఆమోదాన్ని అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని, పోలీసులను ప్రయోగించే అవకాశం ఉందని, అన్నింటినీ ఎదుర్కొని పోరాటానికి సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. వైసీపీకి ఉన్న ప్రజాదరణతో రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మరో ఏడాదిలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు.

# పరిస్థితి మరింత దిగజారింది

మొదటి తరువాయి

రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా అనుసరించాల్సిన వ్యూహంపై సమీక్షించారు. ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, గోవా, మణిపూర్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ... ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, గోవా, మణిపూర్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాల్లో ఎన్నికలకు పార్టీ సన్నద్ధమవుతున్న తరుణంలో, సీడబ్ల్యూసీ ఈ అంశాలపై చర్చించి దేశం ముందు "ప్రత్యామ్నాయం, విధానం, పరిష్కారాలను" ఉంచాలని ఖర్గే అన్నారు. "మన పోరాటం ఎప్పుడూ కేవలం రాజకీయ అధికారం కోసం మాత్రమే సాగలేదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, భారత రాజ్యాంగాన్ని నిలబెట్టడం, అలాగే భారత ప్రజల కోసం, ఈ దేశాన్ని వారసత్వంగా పొందబోయే తరాల కోసం మెరుగైన భవిష్యత్తును నిర్మించడం కోసం సాగిన పోరాటం అది" అని ఆయన సూచించారు. ఈ ప్రభుత్వ విధానాలతో దేశ యువత నిరాశ, నిస్పృహలకు లోనతున్నారని అన్నారు.

# బ్యాంకులే రైతుల వద్దకెళ్లాలి

మొదటి తరువాయి

తీర్చిదిద్దే లక్ష్యంలో బ్యాంకింగ్, ఆర్థిక రంగం కీలక భాగస్వాములుగా మారాలని అన్నారు. ప్రభుత్వ వ్యయంతో ఈ లక్ష్యాన్ని సాధించడం సాధ్యం కాదనీ, భారీ స్థాయిలో ప్రయివేట్ పెట్టుబడులు, బలమైన ఆర్థిక సంస్థలు, లోతైన ఆర్థిక మార్కెట్లు, వినూత్న నిధుల విధానాలు అవసరమని స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్-2047 కేవలం విజన్ డాక్యుమెంట్ కాదనీ, తెలంగాణ ప్రజల అభివృద్ధి ఒప్పందమని వివరించారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలంటే బ్యాంకింగ్ రంగం కూడా రూపాంతరం చెందాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్ బ్యాంకింగ్ వ్యూహాన్ని రూపొందించాల్సిన అవసరముందన్నారు.

ఆర్థిక వ్యవస్థకు గ్రామీణ, వ్యవసాయమే పునాది బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను ఎంతవరకు సాధించాయన్నదే కాకుండా, ఇచ్చిన రుణాలతో ఎంత అభివృద్ధి జరిగింది, ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎన్ని ఉద్యోగాలు సృష్టించబడ్డాయనే అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేసుకోవాలని భట్టి విక్రమార్క అన్నారు. వ్యవసాయ ఉత్పాదకత ఎంత పెరిగింది, గ్రామీణ ఆదాయం ఎంత మెరుగుపడింది, ప్రయివేట్ పెట్టుబడి ఎంత సమీకరించబడింది అన్నదే బ్యాంకింగ్ పనితీరుకు నిజమైన కొలమానమని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గ్రామీణ, వ్యవసాయ రంగం పునాది అని వివరించారు. రైతులకు రుణాలు అవసరమయ్యే సమయంలోనే అందించాలని సూచించారు. అర్హత ఉన్న రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నారు. రుణం కోసం బ్యాంకును వెతుక్కుంటూ రైతులు రావడం కాదనీ, బ్యాంకింగ్ వ్యవస్థే రైతుల వద్దకు వెళ్లాలని కోరారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ సహా ఇతర అనుబంధ రంగాలను అధికారిక రుణ వ్యవస్థలోకి తేవాలని అన్నారు. రైతుకు రుణం ఇవ్వడం మాత్రమే కాకుండా, ఆ రుణాన్ని అధిక, స్థిరమైన వ్యవసాయ ఆదాయంగా మార్చడమే లక్ష్యంగా ఉండాలని సూచించారు.

రూ.52,337 కోట్ల రుణాలివ్వడం అభినందనీయం

జూన్ నాటికి బ్యాంకులు వ్యవసాయ రంగానికి రూ.52,337 కోట్లు రుణాలుగా అందించడం అభినందనీయమని భట్టి అన్నారు. అయినప్పటికీ రుణాలు సకాలంలో అందడం ముఖ్యమని సూచించారు. రైతు రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే కేవలం రికవరీ చర్యలకే పరిమితం కాకుండా, వారి ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించాలన్నారు. ఉత్పాదకత, మార్కెట్ సదుపాయాలు, కోత అనంతర వసతులు, వర్కింగ్ క్యాపిటల్ వంటి అంశాలను రుణ వ్యూహంలో భాగం చేయాలని సూచించారు. తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా రంగం కీలకమని అన్నారు. రుణం మంజూరు కావడం కంటే అవసరమైన సమయంలో డబ్బు చేతికి అందడం వ్యాపారులకు ముఖ్యమని చెప్పారు. దరఖాస్తు, మంజూరు, పంపిణీ ప్రక్రియకు స్పష్టమైన, కొలవదగిన కాలపరిమితి ఉండాలని ఆదేశించారు. క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్‌ప్రైజెస్ కింద ఈ త్రైమాసికంలో రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలు ఆమోదం పొందడం అభినందనీయమన్నారు. వాటికి మంజూరు చేసే రుణాలకు పూచీకత్తు నిబంధనల పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టొద్దని చెప్పారు.


అధునాతన ఫైనాన్సింగ్ అవసరం

తెలంగాణ రైజింగ్-2047లోని క్యూర్, ప్యూర్, రేర్ విధానాలకు అనుగుణంగా ప్రాంతాల అవసరాలను బట్టి ప్రత్యేక రుణ వ్యూహాలను రూపొందించాలని భట్టి అన్నారు. క్యూర్‌లో ఏఐ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఏరోస్పేస్, స్టార్టప్‌లు, నాలెడ్జ్ రంగాలకు అధునాతన ఫైనాన్సింగ్ అవసరమని సూచించారు. ప్యూర్ ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, పారిశ్రామిక క్లస్టర్లు, గృహ నిర్మాణం, మౌలిక వసతులకు నిధులు అవసరమన్నారు. రేర్ ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, డెయిరీ, ఫిషరీస్, గ్రామీణ పరిశ్రమలకు సకాలంలో, సరసమైన రుణాలు అందించాలని చెప్పారు.

తెలంగాణ రైజింగ్-2047 బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని భట్టి చెప్పారు. వ్యవసాయ, ఉత్పాదకత ఆధారిత రుణాలు, ఎంఎస్ఎంఈలు--స్టార్టప్ ఫైనాన్స్, మహిళా పారిశ్రామికవేత్తలు, గ్రామీణ పరిశ్రమలు, యువత ఉపాధి ఆధారిత రుణాలు, గ్రీన్--క్లైమేట్ ఫైనాన్స్, డిజిటల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్, జిల్లాల మధ్య క్రెడిట్ వ్యత్యాసాల నివారణ, దీర్ఘకాలిక మౌలిక వసతుల ఫైనాన్స్, కొత్త పరిశ్రమలు--సాంకేతిక రంగాలకు సంబంధించిన అంశాలకు ఇందులో స్పష్టమైన వార్షిక లక్ష్యాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సెర్ప్ సీఈఓ దివ్య, నాబార్డ్ సీజీఎం చిన్మయ్ కుమార్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది, ఎస్ఎల్బీసీ కన్వీనర్ సతీష్ కుమార్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, డీఎఫ్ఎస్ డైరెక్టర్ మానస గంగోత్రి ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# యూఏఈపై ఇరాన్ మిస్సైల్ దాడి..

**-ఇరాన్‌తో అన్ని వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు రద్దు**
**-మిస్సైల్ దాడుల ఆరోపణల నేపథ్యంలో కీలక నిర్ణయం**
**-షిప్పింగ్ మార్గాలే లక్ష్యంగా దాడులంటూ ఆరోపణ**
**-సరిహద్దు జలాల్లో పడిన క్షిపణితో ఆందోళన**
**-ఆరోపణలను ఖండించిన ఇరాన్ విదేశాంగ శాఖ**
**-ప్రాంతీయ భద్రతకు ముప్పుగా మారుతున్న ఉద్రిక్తతలు**
**-యూఏఈ ప్రజలకు ఎమర్జెన్సీ అలర్ట్ జారీ**
**-మిస్సైల్ ముప్పుపై అప్రమత్తమైన గల్ఫ్ దేశాలు**
**-హోర్ముజ్ జలసంధిపై కొనసాగుతున్న ప్రతిష్ఠంభన**
**-జలసంధి నియంత్రణపై ఇరాన్, అమెరికా భిన్న వాదనలు**



**హైదరాబాద్**

ఇరాన్ యుద్ధం ఇంకా కొనసాగుతున్న వేళ పొరుగునే ఉన్న యూఏఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌తో ఉన్న అన్ని వ్యాపార, వాణిజ్య ఒప్పందాల్ని రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. తాజా యుద్ధం నేపథ్యంలో ఇరాన్ తమపై వరుసగా మిస్సైల్ దాడులకు దిగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు బుధవారం వెల్లడించింది. "యూఎస్-ఇరాన్ యుద్ధం కారణంగా స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ఇరాన్‌తో అన్ని రకాల వాణిజ్య, వ్యాపార, ఆర్థిక ఒప్పందాల్ని రద్దు చేసుకుంటున్నాం.తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ నిర్ణయం అమలవుతుంది" అని ఇరాన్ విదేశాంగా శాఖ ప్రకటించింది. ఇరాన్ వరుసగా చేస్తున్న మిస్సైల్ దాడులే ఇరాన్ ఈ నిర్ణయం తీసుకునేందుకు కారణం. యూఏఈ సహా గల్ఫ్ దేశాలకు చెందిన షిప్పింగ్ రూట్లపై ఇరాన్ వరుసగా బాలిస్టిక్ మిస్సైళ్లతో దాడి చేస్తోంది. అయితే, యూఏఈలో ఉన్న డిఫెన్స్ సిస్టమ్స్ వాటిని గుర్తించి ధ్వంసం చేస్తున్నాయి. తాజాగా ఒక మిస్సైల్ యూఏఈ సరిహద్దు జలాల్లో పడగా, ఇంకోటి దేశంలోనే పడింది. తమ నౌకా మార్గాన్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడికి దిగిందని యూఏఈ వెల్లడించింది. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఎస్మాయెలి బకాయే ఈ ఆరోపణల్ని కొట్టిపారేశారు. ఇవి ఆధారం లేని ఆరోపణలు అని, వీటివల్ల ప్రాంతీయ విశ్వాసం దెబ్బతింటుందని ఎస్మాయెలి అన్నారు.ఈ అంశంపై యూఏఈ ప్రకటన చేసిన కొద్దిసేపటికే అక్కడి ప్రజలకు ఎమర్జెన్సీ అలర్ట్ వచ్చింది. మిస్సైల్ దాడికి అవకాశం ఉందని, ప్రజలు సురక్షితంగా ఇండ్లలోనే ఉండాలని ఆ అలర్ట్ సారాంశం. అయితే, కొంతసేపటికే ఆ అలర్ట్‌ను అధికారులు ఎత్తివేశారు. మరోవైపు హోర్ముజ జలసంధి విషయంలో ఇంకా ఉద్రిక్తత కొనసాగుతోంది. అమెరికాతో ఒప్పందం కుదిరే వరకు జలసంధి మూసి ఉంటుందని ఇరాన్ ప్రకటించింది. అయితే, జలసంధి తమ ఆధీనంలోనే ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

# ఇమ్రాన్‌ఖాన్‌ను కలిసిన భార్య, సోదరి..



న్యూఢిల్లీ


పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను ఆయన భార్య, సోదరి కలిశారు. తొమ్మిది నెలల తర్వాత ఇమ్రాన్‌ను కుటుంబ సభ్యులు కలిశారు. ఈ ఏడాది తొలిసారి. రావల్పిండిలోని అడియాలా జైలులో ఇమ్రాన్ ఖాన్ ఖైదీగా ఉన్నారు. అయితే, ఆయనను కలిసేందుకు కుటుంబ సభ్యుల్ని ప్రభుత్వం కొన్ని నెలలుగా అనుమతించలేదు. మధ్యలో ఆయన తరపు లాయర్లు మాత్రమే కలిశారు. దీంతో ఆయన అనారోగ్యంపై చాలావార్తలు ప్రచారంలో ఉన్నాయి.ఈ నేపథ్యంలో ఆయనకు చికిత్స అందించాలని, కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతివ్వాలని కోరుతూ ఆయన సన్నిహితులు ఇటీవల పాక్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన కోర్టు ఇమ్రాన్‌ఖాన్‌ను వెంటనే జైలు నుంచి ఇస్లామాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించాలని ఆదేశించింది. తగిన చికిత్స అందించాలని సూచించింది. ఇదే సమయంలో వారానికోసారి కుటుంబ సభ్యులు కలిసేందుకు అనుమతించింది. అలాగే, ఫోన్ల ద్వారా కూడా నిత్యం సంప్రదించవచ్చని తెలిపింది. దీంతో 9 నెలల తర్వాత ఇమ్రాన్ భార్య బుష్రా బీబి, ఇమ్రాన్ సోదరి నోరీన్ నాజి.. బుధవారం ఇమ్రాన్ ఖాన్‌ను కలిశారు. అడియాలాలోని జైలులో కలిసి దాదాపు 15 నిమిషాలపాటు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు ఇమ్రాన్ ఆరోగ్యంపై ఆరాతీశారు. ఆయనను కోర్టు ఆదేశాల ప్రకారం షిఫా ఆస్పత్రికి తరలించే అంశంపై జైలు అధికారులతో మాట్లాడారు.కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు ఇమ్రాన్‌ను ఆస్పత్రికి తరలించే అవకాశం ఉంది. అక్కడ ఆయన సెప్టెంబర్ 16 వరకు ఉంటారని కోర్టు సూచించింది. పూర్తి చికిత్స అనంతరం వైద్యుల బృందం తగిన నివేదిక ఇవ్వాలని సూచించింది. అక్కడ చికిత్స సమయంలో ఇమ్రాన్ ఫ్యామిలీ వైద్యులు, లాయర్లను కూడా కలుసుకోనివ్వాలని ప్రభుత్వానికి సూచించింది. అవినీతి కేసులలో పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అక్కడి షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం 2023, ఆగస్టులో అరెస్టు చేసింది. అప్పటినుంచి మూడేళ్లుగా ఆయన జైలులోనే ఉన్నారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు పునరుద్ధరించాలి

మొదటి తరువాయి

తెలంగాణ రక్షణ సేన, హెచ్ఎంఎస్ చేసిన హెచ్చరికలకు గత నెలలో ప్రభుత్వం స్పందించిందని తెలిపారు. కానీ ఒక్క నెల మాత్రమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి మళ్లీ ఈ నెల మెడికల్ బోర్డు పెట్టటం లేదని విమర్శించారు. ఇలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రతి నెల బోర్డు పెట్టాలని డిమాండ్ చేశారు. ట అలియాస్ పేర్ల అంశాన్ని కూడా ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. కార్మిక యూనియన్ల హక్కులు కోల్పోయేందుకు కారణమైన వ్యక్తి కూనంనేని సాంబశివరావు అని ఆమె విమర్శించారు. అలియాస్ పేర్లతో ఉద్యోగాలు రాక ఇబ్బంది పడుతున్న వారు నిరాహార దీక్ష చేస్తే వారి దీక్షను ఆయనే విరమింపజేశారని తెలిపారు.

# తెలంగాణ బీజేపీ నేతల మధ్య వర్గపోరు



**హైదరాబాద్**

బీజేపీ జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నాయకులకు ప్రాతినిధ్యం దక్కకపోవడంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొనసాగుతున్న వర్గ రాజకీయాలే దీనికి ప్రధాన కారణమని ఆరోపిస్తూ, రాష్ట్ర నేతలంతా తమ వైఖరిపై ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. గతంలో రాష్ట్రానికి చెందిన సీనియర్ నేతలకు జాతీయ స్థాయిలో కీలక పదవులు దక్కేవని, కానీ ఈసారి ఒక్కరికి కూడా జాతీయ కార్యవర్గంలో చోటు కల్పించలేదని రాజా సింగ్ అన్నారు. తెలంగాణ బీజేపీలో నిరంతరం గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయని, ప్రతి చిన్న విషయానికీ ఢిల్లీకి వెళ్లి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకునే సంస్కృతి పెరిగిపోయిందని విమర్శించారు. నాయకుల మధ్య ఉన్న ఈ తీవ్ర విభేదాల వల్లే 'తెలంగాణ నేతలు మారరు' అనే ముగింపునకు అధిష్టానం వచ్చి ఉంటుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకుందని వ్యాఖ్యానించారు. అలాగే, దేశవ్యాప్తంగా పార్టీని బలోపేతం చేసేందుకు జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నాయకత్వంలో ప్రత్యేక ప్రణాళికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర నేతలంతా పాత విభేదాలను, స్వయం ప్రయోజనాలను పక్కనబెట్టి, పశ్చిమ బెంగాల్ తరహాలో ఐక్యంగా పోరాడి తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఐకమత్యంతో పోరాడితేనే భవిష్యత్తులో పార్టీ అధిష్టానం తగిన గుర్తింపునిచ్చి, పదవులు కేటాయిస్తుందని స్పష్టం చేశారు.

# సీఎం ఇంటిని ముట్టడిస్తాం

మొదటి తరువాయి

అక్రమంగా నిషేధిత జాబితాలో పెట్టిన భూములన్నింటినీ వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కుట్రకు కారకులైన అధికారులపై, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత భూముల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులతో తన్నీరు హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ 22ఏ బాధితుల రక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్‌ను ఏర్పాటు చేసిందనీ, 10 మంది న్యాయవాదులతో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు. అడ్వకేట్ కళ్యాణ్ 812535604 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రజలు ఆందోళన చెందొద్దనీ, బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. 30 శాతం కమీషన్లు, 50-50 సెటిల్‌మెంట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేట్ భూములను 22ఏలో పెట్టిందని ఆరోపించారు.ఎవ్వరూ భయపడి 20 శాతం, 30 శాతం కమీషన్లు ఇవ్వొద్దనీ, తక్కువ ధరలకు ఆస్తులు అమ్ముకోవద్దని కోరారు. ఎంతటి పోరాటానికైనా సిద్ధపడి ప్రభుత్వం మెడలు వంచి ప్రజల ఆస్తులను రక్షించే బాధ్యత బీఆర్ఎస్ తీసుకుంటుందని చెప్పారు. హూడా, హెచ్ఎమ్‌డీఏ ఆమోదించిన లేఅవుట్లలో, 30 ఏండ్ల క్రితం కొనుక్కున్న ఇండ్లను కూడా ఇప్పుడు 22ఏలో పెట్టారంటే దీని వెనుక ఎంత పెద్ద కమీషన్ల దందా నడుస్తోందో అర్థమవుతోందని చెప్పారు. బుద్వేల్ గ్రామం సర్వే నెంబర్ 282, 283, 284లలోని 30 ఎకరాల భూమి కోసం సర్వే సెటిల్‌మెంట్ డైరెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి రాత్రికి రాత్రే 22ఏ నుంచి అనుమతి ఇచ్చి రూ.కోట్ల దందా చేశారని ఆరోపించారు. శేరిలింగంపల్లి సర్వే నెంబర్ 20/1, 21 లో ఎస్ఏఎస్ ఇన్ఫ్రా ప్రాపర్టీ నుంచి 30 శాతం కమీషన్ తీసుకుని 22ఏ నుంచి ఆమోదం తీసుకుని రిజిస్ట్రేషన్లు చేయించారని వివరించారు. బిల్డర్ పని అయిపోయాక మళ్లీ 10 రోజుల క్రితం దాన్ని 22ఏలోకి మార్చారని విమర్శించారు. సంగారెడ్డి సమీపంలో శిల్పా మోహన్ రెడ్డి భూమిని 22ఏ నుంచి తీసి రిజిస్ట్రేషన్లు చేశాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిసి మళ్లీ 22ఏలో పెట్టించారని అన్నారు. వారి ఇష్టారాజ్యంతో కొనుక్కున్న సామాన్యుల జీవితాలు ఏమవ్వాలని ప్రశ్నించారు. అమీన్‌పూర్ కేఎస్ఆర్ కాలనీలో సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ 500 ఇండ్లను 22ఏలో పెట్టి కాలనీవాసులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# స్వాతంత్య్ర దినోత్సవం రోజున బుర్కా డ్యాన్స్..

**యూపీలో స్కూల్ సీజ్**



**గోండా: ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :**
స్వాతంత్య్ర దినోత్సవం రోజున ఉత్తరప్రదేశ్‌లోని ఓ స్కూల్‌లో విద్యార్థినులు బుర్కా డ్యాన్స్ చేశారు. హిందూ అమ్మాయిలకు బుర్కా వేసి.. సినిమా పాటలపై డ్యాన్స్ చేయించారు. ఈ ఘటన గోండా జిల్లాలోని బబాన్‌జోత్ ఏరియాలో ఉన్న ఔసాని బుజుర్గ్ స్కూల్‌లో జరిగింది. డ్యాన్స్ వీడియో వైరల్ కావడంతో .. విద్యాశాఖ అధికారులు తనిఖీ చేపట్టారు. అయితే ప్రభుత్వ అనుమతి లేకుండా ఆ స్కూల్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. స్థానిక విద్యాశాఖ అధికారి అమిత్ కుమార్ సింగ్ ఆదేశాల ప్రకారం బ్లాక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రియాజ్ అహ్మద్ తనిఖీ చేపట్టారు. స్కూల్ నిర్వహణ ఆపేయాలని కోరుతూ వారం క్రితమే ఆదేశాలు ఇచ్చినట్లు అహ్మద్ తెలిపారు. కానీ ఆదేశాలు పక్కన పెట్టి స్కూల్‌ను నిర్వహించారు. స్కూల్ మేనేజర్ ఆఫీసుతో పాటు ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని మూసివేశారు. ప్రధాన గేటును కూడా అధికారులు సీజ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారాన్ని చేరవేశారు. ఆ స్కూల్‌లో ఉన్న విద్యార్థులను సమీప ప్రభుత్వ, గుర్తింపు స్కూళ్లలో చేర్పించారు.

## పెను విషాదం.. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్‌లో బంగారు గని కూలి 30 మంది మృతి




సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ దేశంలో పెను విషాదం చోటు చేసుకుంది. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ పశ్చిమ ప్రాంతంలోని అబ్బా వద్ద మంగళవారం ఓ బంగారు గని కూలిపోవడంతో కనీసం 30 మంది గని కార్మికులు మృతి చెందగా ..మరికొందరు అందులో చిక్కుకుపోయారని అధికారులు, స్థానికులు తెలిపారు. గనిలో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు సహాయక బృందాలు ముమ్మర చర్యలను చేపట్టాయి. అయితే వారు ప్రాణాలతో దొరికే అవకాశాలు చాలా తక్కువని ప్రమాదంలో ప్రాణాలతో బయటపడిన ఫ్లోరియన్ గగుండే అనే కార్మికుడు తెలిపారు. సహాయక బృందాలు, స్థానికులతో కలిసి గంటల తరబడి శ్రమించి కూలిపోయిన గని నుండి 30 మృతదేహాలను వెలికితీశారని, గాయపడిన కార్మికులకు చికిత్స అందిస్తున్నారని అధికారులు తెలిపారు. బురదలో కూరుకుపోయిన యువతీ యువకుల మృతదేహాలతో ఆ ప్రదేశమంతా హృదయవిదారకంగా మారింది. సహాయం కోసం పలువురు కోసం కేకలు వేయడంతో ఆ ప్రాంతమంతా యుద్ధభూమిని తలపించింది. బాధితకుటుంబాలను ఆదుకుంటామని అధికారులు తెలిపారు. కాగా, మధ్య ఆఫ్రికా గణ తంత్రంలో చిన్న తరహా గనుల తవ్వకంలో వేలాది మంది పనిచేస్తుంటారు. ఇక్కడ గనులు కూలిపోవడం సర్వసాధారణం. గని కార్మికులకు సాధారణంగా తగినంత రక్షణ ఉండకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి.

# విజయ్ సర్కార్ యూటర్న్..


**- సీజేపీ విద్యార్థి నిరసనలపై నిషేధ ఉత్తర్వు రద్దు**



**చెన్నై**
తీవ్ర వ్యతిరేకత వెల్లువెత్తిన దరిమిలా వామపక్షాలు, తమిళనాడు కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) నిర్వహించే నిరసనల్లో విద్యార్థులు పాల్గొనకుండా నిరోధిస్తూ జారీ చేసిన వివాదాస్పద ఉత్తర్వును విజయ్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం బుధవారం రద్దు చేసింది. ఆగస్టు 14న పాఠశాల, ఉన్నత విద్యా శాఖలకు జారీ చేసిన ఈ ఉత్తర్వును బుధవారం ప్రభుత్వం ఉపసంహరించుకున్నది. ఈ ఉత్తర్వును సీజేపీ తీవ్రస్థాయిలో విమర్శించింది. ఇది రాజ్యాంగ విరుద్ధమైన, అహేతుక చర్యగా సీజేపీ జాతీయ సహ కన్వీనర్ సౌరవ్ దాస్ అభివర్ణించారు. అయితే, బీజేపీ ఈ చర్యకు మద్దతు పలికింది. ఆ పార్టీ నేత వినోజ్ పీ సెల్వం సీజేపీ, వామపక్ష పార్టీలను అరాచక శక్తులుగా అభివర్ణించారు.

## ఇంటి పనుల్లో రోబోలకు పోటీలు

**బీజింగ్**
రోబోల టెక్నాలజీ విషయంలో చైనా దూసుకుపోతున్నది. ఇప్పటి వరకు మైదానాలు, ఖాళీ స్థలాల్లోనే ముందే నిర్దేశించిన పనులు చేయించేవారు.



బుధవారం రోబోలకు ముందస్తు ఏర్పాట్లు లేని ఇంట్లో పనులపై సెకండ్ వరల్డ్ హ్యూమనాయిడ్ రోబో గేమ్స్ పేరుతో పోటీలు నిర్వహించారు. ఇందులో పలు కంపెనీలకు చెందిన రోబోలు పాల్గొన్నాయి. లివింగ్ రూమ్‌ను సర్దడం, బెడ్‌రూమ్‌లో బట్టలు సర్దడం, బాత్రూమ్‌లో బట్టలు ఉతికి బాల్కనీలో ఆరేయడం లాంటి మూడు పనుల్లో 300 పాయింట్లకు పోటీ నిర్వహించారు.

# కుమార్తెపై తండ్రి అత్యాచారం

**బాలిక ప్రసవించిన బిడ్డను అమ్మకం**

**రాయ్‌పూర్: ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :**
ఒక వ్యక్తి తన కుమార్తెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ బాలిక గర్భం దాల్చడంతో ఒకసారి అబార్షన్ చేయించాడు. మరోసారి గర్భవతి కావడంతో వివాహమైనట్లు తప్పుడు ఆధారాలు సృష్టించాడు. ఆసుపత్రిలో ఆమె ప్రసవించిన బిడ్డను డాక్టర్ సహాయంతో అమ్మేశాడు. బాధిత యువతి ఫిర్యాదుపై ఆమె తండ్రితో సహా ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. 16 ఏళ్ల కుమార్తెపై ఆమె తండ్రి పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బయటపెడితే చంపేస్తానని ఆమెను బెదిరించాడు. ఆ బాలిక గర్భం దాల్చగా మాత్రలతో అబార్షన్ అయ్యేలా చేశాడు.కాగా, ఆ తర్వాత కూడా ఆ వ్యక్తి తన



కూతురుపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో 2025లో ఆ బాలిక గర్భందాల్చింది. ఈ విషయం తెలుసుకున్న తండ్రి ఆమెను ఒక మహిళ ఇంటికి తీసుకెళ్లాడు. ఆ మహిళ తనకు తెలిసిన వ్యక్తి ఇంట్లో ఆ యువతిని కొన్ని రోజులు ఉంచింది. అతడితో వివాహమైనట్లు నమ్మించేందుకు, ఆ బాలికను మేజర్‌గా చూపించేందుకు ఆధార్ కార్డును ఫోర్జరీ చేశారు. మరోవైపు రాయ్‌పూర్‌లోని దంగనియాలో ఉన్న ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కాన్పు కోసం ఆ యువతిని అడ్మిట్ చేశారు. సిజేరియన్ ద్వారా మగబిడ్డకు ఆమె జన్మనిచ్చింది. అయితే ప్రసవం తర్వాత డాక్టర్ సహాయంతో ఆ బిడ్డను యువతి తండ్రి అమ్మేశాడు. ఆ తర్వాత 15 రోజుల పాటు తనకు తెలిసిన వ్యక్తి ఇంట్లో ఆమెను ఉంచాడు. అనంతరం తన ఇంటికి తీసుకెళ్లాడు. ఆ యువతి చివరకు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. దీంతో ఆమె తండ్రితో సహా ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద ఉన్న రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోక్సో, పిల్లల చట్టాలతో సహా పలు సెక్షన్ల కింద నిందితులపై కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# కెనడాపై సుంకాల విధింపు వాయిదా

**వాషింగ్టన్ ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :**
కెనడాకు చెందిన పలు రకాల వస్తువులపై దిగుమతి సుంకాల విధింపును మూడు రోజుల పాటు వాయిదా వేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నానని ఆయన చెప్పారు. 'పత్రాల ఖరారుకు లోబడి అమెరికా, కెనడా మధ్య ఒప్పందం ఖరారైంది. కాబట్టి బుధవారం ఉదయం నుంచి అమలులోకి రావాల్సిన సుంకాలను మూడు రోజుల పాటు వాయిదా వేస్తున్నాను' అని వివరించారు. సుమారు 20 బిలియన్ డాలర్ల విలువైన కెనడా దిగుమతులపై యాభై శాతం సుంకాలు అమలులోకి రావడానికి రెండు గంటల ముందు ట్రంప్ ప్రకటన వెలువడింది. ఆటోలపై అమెరికా సుంకాలు, పలు కెనడా రాష్ట్రాలలో అమెరికా మద్యం అమ్మకాలను నిషేధించడం వంటి పలు అంశాలపై రెండు దేశాల



మధ్య ప్రతిష్టంభన నెలకొంది. ట్రంప్, కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఈ వారంలో రెండు సార్లు టెలిఫోన్ సంభాషణలు జరిపారు. ఆగస్ట్ 19వ తేదీ లోగా కొత్త సుంకాలు విధిస్తామని ట్రంప్ హెచ్చరించిన తర్వాత ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు ముమ్మరంగా జరుగుతున్నాయి. 'చర్చలలో గణనీయమైన పురోగతి కన్పిస్తోంది. అయినా చేయాల్సిన ముఖ్యమైన పని ఇంకా ఉంది' అని కార్నీ తెలిపారు. తుది వాణిజ్య ఒప్పందం కీస్టోన్ ఎక్సఎల్ పైప్‌లైన్ పునరుద్ధరణకు వీలు కల్పిస్తుందని ట్రంప్ చెప్పారు. అల్బెర్టాను అమెరికాతో అనుసంధానించే ఈ పైప్‌లైన్‌ను ఒబామా, బైడెన్ ప్రభుత్వాలు నిలిపివేశాయి. పైప్‌లైన్‌ను పర్యావరణవేత్తలు, స్థానిక సమాజాలు చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నాయి. అయితే రోజుకు 83 వేల బ్యారల్స్ చమురును రవాణా చేసే ఈ పైప్‌లైన్‌ను పునరుద్ధరించాలని తాను కోరుకుంటున్నానని ట్రంప్ అనేక పర్యాయాలు తెలిపారు.

# అంతరిక్ష రంగంలో చైనా సంచలనం!

**తొలిసారి భూమిపై రాకెట్ బూస్టర్ ల్యాండింగ్**

**బీజింగ్ ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :**
చైనా తన వాణిజ్య అంతరిక్ష రంగంలో కీలక ముందడుగు వేసింది. పునర్వినియోగ రాకెట్ సాంకేతికతలో భాగంగా చైనాకు చెందిన స్టార్టప్ సంస్థ ల్యాండ్‌స్పేస్ తొలిసారిగా తన జూక్యూ- 3 రాకెట్ మొదటి దశను బుధవారం విజయవంతంగా భూమిపై దింపింది. దీంతో కక్ష్యలోకి వెళ్లే రాకెట్ బూస్టర్‌ను విజయవంతంగా తిరిగి స్వాధీనం చేసుకున్న ప్రయివేటు అంతరిక్ష సంస్థల జాబితాలో ల్యాండ్‌స్పేస్ కూడా చేరింది. ఇప్పటి వరకూ ఈ ఘనత సాధించిన సంస్థలలో స్పేస్‌ఎక్స్, బ్లూ ఆరిజన్ ఉన్నాయి. ఈ రంగంలో అమెరికా ఇప్పటికే ముందంజలో ఉండగా అంతరాన్ని తగ్గించే దిశగా చైనా తాజాగా కీలక అడుగు వేసింది. రాకెట్ బూస్టర్‌ను తిరిగి స్వాధీనం చేసుకొని వాటిని మళ్లీ ప్రయోగిస్తే అంతరిక్ష



ప్రయోగాల ఖర్చు గణనీయంగా తగ్గిపోతుంది. అంతేకాక ఉపగ్రహాలను తరచుగా అంతరిక్షంలోకి పంపేందుకు ఇది మరింతగా ఉపయోగపడుతుంది. 66.1 మీటర్ల పొడవైన జూక్యూ -- 3 రాకెట్ వాయవ్య చైనాలోని డోంగ్‌ఫెంగ్ కమర్షియల్ స్పేస్ ఇన్నొవేషన్ పైలట్ జోన్ నుంచి నింగిలోకి దూసుకుపోయింది. ప్రయోగం అనంతరం దాని తొమ్మిది ఇంజిన్లతో కూడిన మొదటి దశ రాకెట్ నుంచి విడిపోయింది. అది 390 కిలోమీటర్లు ప్రయాణించి ప్రయోగ కేంద్రానికి ఆగ్నేయ దిశలో ఉన్న గన్సు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ల్యాండింగ్ ప్రదేశంలో విజయవంతంగా దిగింది. చైనా ప్రభుత్వ వార్తా సంస్థ సిన్హువా కథనం ప్రకారం...జూక్యూ -- 3 రాకెట్ మీథేన్, ద్రవ ఆక్సిజన్‌తో పనిచేస్తుంది. ఒక్కసారి ప్రయోగించే విధానంలో జూక్యూ -- 3 తక్కువ భూ కక్ష్యలోకి గరిష్టంగా 14.2 టన్నుల బరువును మోసుకెళ్లగలదు. భవిష్యత్తులో జూక్యూ -- 3 బూస్టర్‌ను 20 పర్యాయాల వరకూ పునర్వినియోగం చేయాలని ల్యాండ్‌స్పేస్ లక్ష్యంగా పెట్టుకుంది. చైనా గత నెలలోనే రాకెట్ రికవరీలో కీలక విజయాన్ని సొంతం చేసుకుంది. జూలై 10న లాంగ్ మార్చ్ -- 10బీ రాకెట్ తొలి దశను సముద్రంలో ఏర్పాటు చేసిన వేదికపై విజయవంతంగా రికవరీ చేసింది. తాజాగా జూక్యూ- 3 రాకెట్ ప్రయోగం ద్వారా తొలిసారి భూమిపై కూడా ల్యాండ్ చేసింది.

# కోవిడ్ విస్తరణ అమెరికా పాపమే!

**-కోవిడ్ రికార్డుల దాపరికం నిజమేనని ఒప్పుకోలు**
**-నవంబర్ 12న శిక్ష ఖరారు చేయనున్న కోర్టు**
**-ప్రపంచవ్యాప్త తప్పిదాన్ని చైనాపైకి నెట్టే ప్రయత్నం**
**-వెల్లడవుతున్న వాస్తవాలు..అమెరికా ఫెడరల్ కోర్టులో నేరాన్ని అంగీకరించిన ఫాచీ సలహాదారు డేవిడ్ మోరెన్స్**

**గ్రీన్‌బెల్ట్ (మేరీల్యాండ్)**
కోవిడ్ మహమ్మారి చైనా లేబొరేటరీస్ నుంచి ప్రపంచంలోకి విస్తరించిందని అమెరికా చేసిన ప్రచారం అవాస్తవమని తేలిపోయింది. తాను చేసిన తప్పుల్ని చైనా మీదకు నెట్టి, ఆ దేశాన్ని అభాసుపాలు చేయాలనే ప్రయత్నాల గుట్టురట్టు అయ్యింది. కోవిడ్ సమయంలో అంతటి దుష్ప్రచారం తమ దేశంపై జరుగుతున్నా, చైనా భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టిందే తప్ప, ఏనాడు ఏ దేశాన్ని నిందించలేదు. దీనితో భారతదేశంలో కూడా చైనా లేబరేటరీల నుంచే కోవిడ్ మహమ్మారి వచ్చిందనే ప్రచారాన్ని మోడీ సర్కారు నిరోధించేచర్యలు చేపట్టలేదు. కాలం గిర్రున తిరిగి, నిజం నిలకడ మీద ప్రపంచానికి తెలిసి వస్తున్నది. అసలు కోవిడ్ వైరస్‌పై ప్రయోగాలు చేసింది అమెరికానే అనీ, ఆ దేశం దానికోసం నిధుల్ని కూడా సమకూర్చిందని ఆ ఆపరేషన్‌లో భాగస్వాములు అయిన మాజీ అధికారులు ఇప్పుడు స్పష్టంచేస్తున్నారు. దీనిపై అమెరికాలో నమోదైన కేసుల్లో ఇప్పటికే పలువురు అరెస్టు అయ్యారు. కరోనా పరిశోధనలకు అమెరికా నిధులు సమకూర్చిందని ఆ దేశ మాజీ అధికారి అంగీకరించారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ ప్రధాన వైద్య సలహాదారు డాక్టర్ ఆంథోనీ ఫాచీ వద్ద సలహాదారుగా పని చేసిన డేవిడ్ మోరెన్స్ ఈ విషయాన్ని బహిరంగంగా



వెల్లడించారు.కొవిడ్ వైరస్‌పై పరిశోధనలకు వెచ్చించిన నిధుల రికార్డులు, ఇతర పత్రాలను అధికారిక సిస్టమ్‌లో కాకుండా, చట్టాల నుంచి తప్పించుకోవడానికి వ్యక్తిగత ఇ-మెయిల్స్‌లో దాచినట్లు పేర్కొన్నారు. కొవిడ్ పరిశోధన గ్రాంట్లకు సంబంధించి ఏప్రిల్ 2020 నుంచి ఏజెన్సీకి అందిన ప్రజా రికార్డుల అభ్యర్థనలను అడ్డుకున్నట్లు డేవిడ్ మోరెన్స్‌పై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై అధికారులు ఆయనను విచారించగా.. తన తప్పును అంగీకరించారు. కోవిడ్ మహమ్మారి మొదలైన సమయంలో ఆంథోనీ ఫాచీ 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అలర్జీ అండ్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్' (ఎన్ఐఏఐడీ) అధిపతిగా ఉండగా, తాను సహాయకుడిగా ఉన్నానని ఫెడరల్ కోర్టులో జరిగిన విచారణ సందర్భంగా మోరెన్స్ పేర్కొన్నారు. ఈ కేసులో ఆయనకు గరిష్ఠంగా ఐదేండ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. వుహాన్ ల్యాబ్ నుంచి కొవిడ్-19 ఉద్భవించిందన్న ఆరోపణల నేపథ్యంలో.. గబ్బిలాల్లోని కరోనా వైరస్‌లపై చేస్తున్న పరిశోధన గ్రాంటును నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ రద్దు చేయాలని నిర్ణయించుకుంది. అయితే, ఆ గ్రాంటును పునరుద్ధరించడానికి ల్యాబ్ నుంచి కొవిడ్ లీక్ అయిందన్న విషయాన్ని తప్పుడు కథనంగా చూపేలా సాయం చేస్తానని మోరెన్స్ చైనాలోని యాజమాన్యానికి హామీ ఇచ్చారని ప్రాసిక్యూటర్లు తెలిపారు. అందులో భాగంగానే కరోనా సహజసిద్ధంగా, జంతువుల నుంచే వ్యాప్తి చెందిందనే వాదనను బలంగా ప్రచారం చేయించారన్నారు. ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు వారు ప్రభుత్వ ఇ-మెయిల్ ఖాతాకు బదులుగా మోరెన్స్ వ్యక్తిగత ఖాతాను ఉపయోగించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపినట్లు గుర్తించామన్నారు. దీంతో ఈ విషయంపై ఆంథోనీ ఫాచీని కూడా విచారించే అవకాశం ఉంది. కరోనాపై ప్రమాదకర పరిశోధనల కోసం చైనాలోని వుహాన్ ప్రయోగశాలకు అమెరికా నుంచి నిధులు అందాయని, ఆ వైరస్ పుట్టుకపై వాస్తవాలను అగ్రరాజ్య ఉన్నతస్థాయి వ్యక్తులు తొక్కిపెట్టారని జూన్‌లో అమెరికా మాజీ డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసీ గబ్బార్డ్ వెల్లడించారు. ఈ మొత్తం కుట్ర వెనుక ఉన్న వ్యక్తి.. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రధాన వైద్య సలహాదారుగా పనిచేసిన ఆంథోనీ ఫాచీ అని పేర్కొన్నారు. త్వరలో ఫాచీని కూడా విచారించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ కేసు విచారణలో కోవిడ్ మూలాల రికార్డులు దాచేందుకు కుట్ర పన్నినట్టు డేవిడ్ మోరెన్స్ చెప్పడం వల్ల ఇప్పుడు అంతర్జాతీయస్థాయిలో దీనిపై చర్చకు ప్రాధాన్యత ఏర్పడింది. అమెరికా అసలు రంగు బయటపడుతున్నదని పలు దేశాల్లో ప్రజల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

# పాలిటెక్నిక్ విద్యా భవిష్యత్తు ఏమిటి

**-సాంకేతిక విద్యాను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం**

**-యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలని ఆలోచనను మానుకోవాలి**

**-పాలిటెక్నిక్ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేస శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి..**

**-ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహన్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్ నగర్ నియోజకవర్గ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో వీలినం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని, పాలిటెక్నిక్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నెంబర్ 97ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో ఈరోజు షాద్నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో జీవో నెంబర్ 97ను రద్దు చేసే భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహన్ మాట్లాడుతూ

పాలిటెక్నిక్ విద్య అనేది పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించే ఒక ప్రత్యేక వ్యవస్థ అని పేర్కొన్నారు దీనిని శక్తి శాఖలో కలపటం వలన విద్య వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రభుత్వ కళాశాలలు ప్రైవేట్ పరం అయితే పేద మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఖర్చుతో కూడిన డిప్లొమా విద్య అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు పేద విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య ప్రభుత్వాలు అందుబాటులో ఉంచాలి కాని రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర పన్నుతుందని విమర్శించారుపాలిటెక్నిక్ కళాశాలను సాంకేతిక విద్యాశాఖ పరిధిలోనే కొనసాగించాలని

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 97 ను రద్దు చేయాలని రాష్ట్రంలో సాంకేతిక విద్యా మండలిని విశ్వవిద్యాలయంగా అప్గ్రేడ్ చేస్తామని గతంలో ప్రభుత్వం ప్రకటించడంతో అందుకు మంత్రివర్గం ఉప సంఘం పచ్చ జెండా ఊపింది కానీ ఆ తర్వాత కొత్తగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారని ఐటీ పరిశ్రమలు శాఖ పరిధిలో నడుస్తున్న ఈ యూనివర్సిటీని సాంకేతిక విద్యా శాఖ పరిధిలోకి తెస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆ దిశగా ముందడుగు వేయలేదని తాజాగా ఐటిఐలు ఏటీసీలు పాలిటెక్నిక్ కళాశాల ను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చేర్చాలని సర్కార్ ఆలోచన విధానం సరికాదని దీంతో ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖతో ఆటలాడుతు ఉంటే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చూస్తూ ఊరుకోనేదే లేదని నిర్ణయాలను వెనుక తీసుకోవాలని ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన పాలసీ ద్వారా విద్యార్థులు కార్మికులుగా మారే అవకాశం ఉందని, వేలాదిమంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి పాలిటెక్నిక్ కళాశాలలో జాయిన్ అవుతరానికి నేడు ప్రభుత్వం తీసుకువచ్చిన నిర్ణయాన్ని చూసి విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని, లక్షలాదిమంది విద్యార్థులు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో చదువుతున్నారని ప్రభుత్వం వారికి అధిక సదుపాయాలు కల్పించి అధ్యాపకులు భర్తీ, ల్యాబ్ల ఆధునికరణ వర్క్ షాపులు నిర్వహణ హాస్టల్ అభివృద్ధి చేయాలి కానీ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయడం సరికాదని తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాశ్ నాయక్ షాద్నగర్ ఉపాధ్యక్షుడు సాయి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**-అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి**

**-సమయానికి రాని సిబ్బందిపై సీరియస్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :** కొత్తూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి అకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని తిరిగి పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ అక్కడ అందుతున్న వైద్య సేవలు,పేషెంట్లకు కల్పిస్తున్న సౌకర్యాలు,ఆసుపత్రి నిర్వహణ తీరును పరిశీలించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి ఓపి సేవలు,ఐపీ సేవల రికార్డ్స్,ల్యాబ్ రికార్డ్స్,ఐపీ రికార్డ్స్,మెడికల్ ఫార్మసీ పరిశీలించి పేషంట్లని వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రికి టైంకి రాని సిబ్బందిపై సీరియస్ అయ్యారు.అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, పేషెంట్లకు వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి ఆదేశించారు.

## విద్యార్థుల ఉన్నతికి తోడ్పాటు...

**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ సేవాభావం**

**-గౌతమ్ ఉన్నత విద్యకు ల్యాప్‌టాప్‌తో రవీందర్ యాదవ్ చేయూత**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :** ఫరూఖ్‌నగర్ మండలం భీమారం గ్రామానికి చెందిన పేద విద్యార్థి కుర్వ బుచ్చయ్య కుమారుడు గౌతమ్ ఉన్నత చదువులకు తోడ్పాటుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ల్యాప్‌టాప్‌ను అందజేశారు. సర్పంచ్ గీత వీరేశం చేతుల మీదుగా గౌతమ్‌కు ల్యాప్‌టాప్‌ను అందించారు. ఈ సందర్భంగా గౌతమ్ ఉన్నత విద్యలో రాణించి మంచి భవిష్యత్తును సాధించాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు. పేద విద్యార్థుల విద్యకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, నాయకులు కుర్వ సత్తయ్య, కృష్ణ, రమేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తి చేయాలి

**-సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు**

**-ఆరు గ్యారంటీలు అమలు పరచడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం. - ఆందోజి రవీంద్ర చారి.**




**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర మండల కేంద్రానికి ఈరోజు వచ్చిన సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో చౌదరిగుడా పురవీధులగుంట ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తాలో జండా ఆవిష్కరణ చేసి ఈ సందర్భంగా రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగరావు గారు మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం త్వరగా నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వల్ల 10 లక్షల ఎకరాలకు సాగునీరుతో పాటు రంగారెడ్డి జిల్లాలో త్రాగునీరు సమస్య లేకుండా ఉంటదని ఇలాంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టు నిర్మించడంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహించిందని కాంగ్రెస్ పార్టీ సర్వే కోసం నిధులు కేటాయించింది దాన్ని అభినందిస్తున్నాం ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి త్వరగా పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంధ్ర చారి గారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తుందని 6 గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి నేడు అమర్ పర్సన్ పరిస్థితుల్లో ఉందని ఆయన ఆరోపించారు ఉచిత బస్సు గ్యాస్ సిలిండర్ లాంటి రెండు మూడు పథకాలు తప్ప ఏవి కూడా సక్రమంగా అమలు కావడం లేదని వృద్ధులకు ?4,000 పెన్షన్ ఇవ్వాలని వికలాంగులకు 6000 వితంతువులకు 4000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రతి పేద మహిళలకు 2500 ఇస్తా అన్న హామీని వెంటనే నెరవేర్చాలన్నారు బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు అన్నీ కూడా ప్రభుత్వమే రేషన్ షాప్ ల ద్వారా సప్లై చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య అధ్యక్షత వహించగా ఏఐకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రబలింగంఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీచందర్ రెడ్డి ప్రజానాట్యమండలి కళాకారులు సిపిఐ స్థానిక నాయకులు వి భీమయ్య బాలరాజ్ మంజుల అన్వర్ జంగయ్య పాపయ్య బాలరాజ్ రత్నయ్య మానేయ జంగమ్మ భీమమ్మ శివతదితరులు పాల్గొన్నారు.

# ఎవరిని అడిగి విలీనం చేశారు?

**-తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్**

**-స్కిల్ వర్సిటీలో పాలిటెక్నిక్ కాలేజీల విలీనంపై విద్యార్థుల ఆగ్రహం**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి విలీనం చేస్తూ తీసుకొచ్చిన నిర్ణయంపై విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఎవరిని సంప్రదించి, ఎవరి అభిప్రాయం తీసుకుని పాలిటెక్నిక్ కాలేజీలను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే ఇలాంటి కీలక నిర్ణయాలను ఏకపక్షంగా తీసుకోవడం సరికాదన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులపై ప్రభావం చూపే “శక్తి” స్కీమ్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విధానం వల్ల విద్యార్థులకు మూడు సంవత్సరాల విద్యా కాలం వృథా అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జీవో 97ను రద్దు చేసి, గతంలో ఉన్న విధానాన్ని కొనసాగించాలని కోరారు. పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్వహించడం వల్ల భవిష్యత్తులో ఫీజులు భారీగా పెరిగే ప్రమాదం ఉందని రాజా వరప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా అందించలేకపోతున్న ప్రభుత్వం, పాలిటెక్నిక్ విద్యార్థులను ప్రైవేటు వ్యవస్థ వైపు నెట్టే ప్రయత్నం చేస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు గతంలో డిప్లొమా ఆధారంగా ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా చేరే అవకాశం ఉండేదని, కొత్త విధానం అమలైతే ఆ అవకాశానికి భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు. ఇంజినీరింగ్ చదవాలంటే మళ్లీ ఇంటర్మీడియట్ స్థాయిలో రెండేళ్లు చదవాల్సిన పరిస్థితి ఏర్పడటం విద్యార్థులకు తీవ్ర అన్యాయం అవుతుందని అన్నారు. డిప్లొమా కోర్సులను ఐటీఐ, ఏటీసీ వంటి ఇతర సాంకేతిక కోర్సులతో కలిపితే పాలిటెక్నిక్ డిప్లొమా విద్యకు ఉన్న ప్రత్యేకత, ప్రాధాన్యత తగ్గే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకెళ్లడం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయనే భరోసా లేకుండా నిర్ణయాలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే విద్యార్థి సంఘాలు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని రాజా వరప్రసాద్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సింది పోయి, దాని ప్రాధాన్యతను తగ్గించే విధంగా చర్యలు తీసుకుంటే విద్యార్థుల తరపున పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.

## ఎల్బీనగర్ ఎంఆర్ పిఎస్ ఇంచార్జిగా కొమ్ము రాజశేఖర్ మాదిగ



**జర్నలిస్టు డైరీ-ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ నియోజకవర్గం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇంచార్జిగా కొమ్ము రాజశేఖర్ మాదిగ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎంఆర్ పిఎస్ ఇంచార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ ఈ నియామకాన్ని బుధవారం ప్రకటించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నియామకం ప్రకటన విడుదల చేస్తున్నామని రాగళ్ల ఉపేందర్ మాదిగ ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎంఆర్ పిఎస్ ఇంచార్జిగా నియమితులైన రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ హక్కుల కోసం కృషి చేస్తానని స్పష్టం చేశారు. సుదీర్ఘ కాలంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో పని చేస్తున్న తనకు కీలకమైన ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జిగా బాధ్యతలు అప్పగించిన మంద కృష్ణ మాదిగకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జనాభా ప్రాతిపదికన మాదిగలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాజశేఖర్ ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా చట్టసభల్లో కూడా మేమెంత ఉన్నామో మాకు అంతా ప్రాతినిధ్యం అన్ని రాజకీయ పార్టీలు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి విస్తరించడానికి బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలకు ముఖ్యంగా మంద కృష్ణ మాదిగకు కొమ్ము రాజశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

## ఖాజా పుట్టినరోజు వేడుకలలో సేవా స్ఫూర్తి

### మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆరోగ్య పరికరాలు అందజేత



**మిడ్జిల్, ఆగస్టు 19 జర్నలిస్ట్ డైరీ**

పుట్టినరోజు వేడుకలను సామాజిక సేవతో ముడిపెడుతూ ఖాజా జన్మదినం సందర్భంగా గ్రీన్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కి అవసరమైన వైద్య పరికరాలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఒక బీపీ మానిటర్, ఒక హీమోగ్లోబిన్ మీటర్, 10 థర్మామీటర్లు, 5 పల్స్ ఆక్సీమీటర్లు పీహెచ్‌సీకి అందించారు. ఈ పరికరాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రీన్ హెల్త్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ, పుట్టినరోజు వేడుకలు కేవలం వ్యక్తిగత ఆనందానికే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడేలా నిర్వహించుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ఖాజా పుట్టినరోజును సేవా దినంగా మార్చుకోవడం ఆనందంగా ఉందని, ఈ చిన్న ప్రయత్నం ఆరోగ్య సిబ్బందికి, ప్రజలకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రీన్ హెల్త్ ఫౌండేషన్ సభ్యులు రఫీక్, హమీద్, ఎండి మైబు, నామని శ్రీను పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సక్రమంగా రేషన్ బియ్యం అందించాలి: అదనపు కలెక్టర్



**మిడ్జిల్, ఆగస్టు 19, జర్నలిస్ట్ డైరీ**

జడ్చర్ల పట్టణంలోని మదీనా కాలనీలో గల చౌక ధర దుకాణాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జడ్చర్ల తహశీల్దార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ, డీటీతో కలిసి చౌక ధర దుకాణం నంబర్ 1423001ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలో బియ్యం నిల్వలు, పంపిణీ ప్రక్రియ, రికార్డులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బియ్యం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సక్రమంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.
లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ఈ తనిఖీలో జడ్చర్ల తహశీల్దార్ నర్సింగరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ, డీటీ తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరం

### 150 మందికి వైద్య పరీక్షలు.. ఉచితంగా మందుల పంపిణీ



**పటాన్‌చెరు, ఆగస్టు 19 జర్నలిస్ట్ డైరీ**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం వార్డులో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీ రాజరాజేశ్వరి వైద్య కళాశాల వైద్య బృందం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 150 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా, వైద్యులు ఉచితంగా చికిత్స అందించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలపై ప్రజలకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు కొమిరిశెట్టి మమత అరుణ్‌కుమార్, పడమటి నర్మద గోపాల్‌రెడ్డి, కంజర్ల శ్రీవాణి రవి మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. స్థానిక క్రషర్ యాజమాన్యాలు నిబంధనల ప్రకారం ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ లక్ష్మణ్‌కుమార్, వెంకటేశ్‌గౌడ్, నాగేందర్, వైద్యులు డాక్టర్ లాలాకృష్ణ, డాక్టర్ హరిప్రియ, డాక్టర్ ఇష్మిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "నల్లమల పులి" మాటలు ప్రజలను ఆకట్టుకోవడానికే

**-ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**
**-షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పుట్నాల సాయికుమార్**
**-యువజన మోర్చా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 19 (జర్నలిస్ట్ డైరీ) :** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు షాద్‌నగర్‌లో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ పుట్నాల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా




నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అభినవ్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచినా విద్యార్థుల పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా విద్యార్థుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని విమర్శించారు.
విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం మానుకోవాలని, ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకునే "నల్లమల పులి" మాటలు ప్రజలను ఆకట్టుకోవడానికి మాత్రమే కాకుండా, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలోనూ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ, లక్ష్మీకాంత్ రెడ్డి, చెట్ల వెంకటేష్, శ్రీనివాస్ చారి, ఉదయ్ గౌడ్, అల్లం అనిల్, ప్రశాంత్ గౌడ్, సూర్య గౌడ్, సుధాకర్ అప్ప, శివాజీ, వివేక్, శివ, శ్రీశైలం, యాదయ్య, అభిలాష్, శ్రీధర్, విజయ్, రామకృష్ణ, రావుల రాకేష్, చందు తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలతో అప్రమత్తతే ప్రధానం

**-గుర్తుతెలియని వ్యక్తులకు ఫోన్‌పే, గూగుల్‌పే ద్వారా లావాదేవీలు చేయొద్దు**
**-ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయొద్దు.. మోసానికి గురైతే వెంటనే 1930కు సమాచారం**
**- మల్కాజిగిరి సైబర్ క్రైమ్ డీసీపీ ఎస్వీ నాగలక్ష్మి**



**జర్నలిస్ట్ డైరీ, నాగోలు :** సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాల్లో విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటమే ఆర్థిక నష్టాల నుంచి రక్షణకు ప్రధాన మార్గమని మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ డీసీపీ ఎస్వీ నాగలక్ష్మి అన్నారు. మొబైల్ ఫోన్ల వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని హెచ్చరించారు.
నాగోలు పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ కార్యాలయంలో సీఐ మహమ్మద్ మక్బూల్ జానీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సురక్ష తిరంగా' సైబర్ అవగాహన సదస్సుకు డీసీపీ ఎస్వీ నాగలక్ష్మి, ఏసీపీ ఎస్‌జీ శివశంకర్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మోసాల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
ఏపీకే ఫైల్స్ జోలికి వెళ్లొద్దుగుర్తుతెలియని వ్యక్తుల నుంచి మొబైల్‌కు వచ్చే ఏపీకే (ఏపీకే) ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయవద్దని డీసీపీ సూచించారు. అలాంటి ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా మొబైల్‌లోని వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు తదితర కీలక సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు దొంగిలించే అవకాశం ఉందన్నారు. అనంతరం బ్యాంకు ఖాతాలు, క్రెడిట్ కార్డులు, ఇతర ఆర్థిక లావాదేవీలపై మోసాలకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**గుర్తుతెలియని వ్యక్తులకు ఫోన్‌పే, గూగుల్‌పే చేయొద్దు**

గుర్తుతెలియని వ్యక్తులు అడిగారని ఫోన్‌పే, గూగుల్‌పే వంటి డిజిటల్ చెల్లింపు యాప్స్ ద్వారా ఎలాంటి లావాదేవీలు చేయవద్దని నాగలక్ష్మి సూచించారు. ఇతరుల మాటలు నమ్మి తమ బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు పంపించడం మాత్రమే కాకుండా, తమ ఖాతాను ఇతరుల లావాదేవీల కోసం ఉపయోగించేందుకు కూడా అనుమతించకూడదన్నారు.
ముఖ్యంగా గుర్తుతెలియని వ్యక్తుల నుంచి డబ్బులు స్వీకరించడం, తిరిగి వేరే ఖాతాకు పంపించడం వంటి లావాదేవీలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇలాంటి లావాదేవీల ద్వారా తమ బ్యాంకు ఖాతాను సైబర్ నేరాలకు ఉపయోగించే ప్రమాదం కూడా ఉందని హెచ్చరించారు. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తుల సూచనల మేరకు తమ ఖాతా, యూపీఐ, ఫోన్‌పే, గూగుల్‌పేలను ఉపయోగించకూడదని తెలిపారు.

**పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, లోన్ల పేరుతో మోసాలు**

పార్ట్‌టైమ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని, తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని, అధిక లాభాలు వస్తాయని చెప్పి సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆకర్షిస్తున్నారని డీసీపీ తెలిపారు. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా పరిచయాలు పెంచుకుని ఆర్థికంగా మోసం చేస్తున్న ఘటనలు కూడా జరుగుతున్నాయని చెప్పారు. తెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఇవ్వకూడదని సూచించారు. పిల్లల మొబైల్ వినియోగంపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి
చిన్నపిల్లలకు మొబైల్ ఫోన్లు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని నాగలక్ష్మి సూచించారు. పిల్లలు ఇంటర్నెట్‌లో ఎలాంటి కంటెంట్ చూస్తున్నారు, ఎవరితో చాట్ చేస్తున్నారు, ఏ యాప్స్ ఉపయోగిస్తున్నారు అనే విషయాలను గమనించాలని అన్నారు. అనుచితమైన కంటెంట్ కారణంగా పిల్లలు ఇబ్బందుల్లో పడే అవకాశముందని, తల్లిదండ్రులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి**

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని డీసీపీ నాగలక్ష్మి సూచించారు. ఎంత త్వరగా పోలీసులకు సమాచారం అందిస్తే బదిలీ అయిన డబ్బును నిలిపివేయడానికి, తిరిగి పొందడానికి అంత ఎక్కువ అవకాశం ఉంటుందని తెలిపారు. మోసం జరిగిన తర్వాత బాధపడటం కంటే ముందుగానే అప్రమత్తంగా ఉండటం ఎంతో ముఖ్యమన్నారు.
ఏసీపీ ఎస్‌జీ శివశంకర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల పద్ధతులు, ఆన్‌లైన్ మోసాల నుంచి ప్రజలు ఎలా రక్షించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్‌ఐ సత్యనారాయణ, నాగోలు పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు పి.శివ నాగ ప్రసాద్, సూర్య నాయక్, నర్సింలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ మహాసభను విజయవంతం చేయాలి

**- సెప్టెంబర్ 9న ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీల జాతీయ మహాసభ.**

**జర్నలిస్టు డైరీ' ఎల్బీనగర్:** ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ ఉద్యమాలను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిపై బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగళ్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ మండల కమిటీల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం హయత్‌నగర్ మండల కార్యాలయంలో ఎంఆర్‌పీఎస్, అనుబంధ విభాగాల నియోజకవర్గ సమావేశం ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర రవీందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాగళ్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ పేదరిక నిర్మూలన, అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. మత దురహంకారం, కుల వివక్ష, సామాజిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఉద్యమించాలని సూచించారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉద్యమకారులపై ఉందన్నారు. దేశంలో కొనసాగుతున్న కుల వ్యవస్థ కారణంగానే మెజారిటీ అణగారిన వర్గాలు



పేదరికంలో మగ్గుతున్నాయని ఆయన అన్నారు. పేదరికం, వివక్షకు కారణమవుతున్న కుల వ్యవస్థను రద్దు చేసి దోపిడీ, పీడన, అసమానతలు లేని సమసమాజాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిపై ప్రజా ఉద్యమాలను నిర్మించాలని కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ నేటి నుండి వివిధ బస్తీలకు డివిజన్లకు వెళ్లి నూతన కమిటీలు వేస్తూ నాలుగవ తేదీన హయత్ నగర్ సరూర్నగర్ నూతన మండల కమిటీల సభలను విజయవంతం చేయాలని మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమ గౌరవాన్ని అస్తిత్వాన్ని నిలబెట్టేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**గ్రామ కమిటీల ఏర్పాటుపై దృష్టి**

ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని రాగళ్ల ఉపేందర్ మాదిగ సూచించారు. గ్రామ కమిటీల ఏర్పాటు విషయంలో నాయకులు నిర్లక్ష్యం వీడి వెంటనే గ్రామాల్లో పర్యటించి కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని అనుబంధ సంఘాల కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేని చదువుకున్న యువతను కమిటీల్లో భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 5లోపు అన్ని గ్రామ, మండల కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేసి వరంగల్ జాతీయ మహాసభకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ మాజీ ఇన్‌చార్జి ఎమ్ ఎస్ పి సీనియర్ నాయకులు బత్తిన సుధాకర్ మాదిగ, ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎర్ర రవీందర్ మాదిగ, జాతీయ నాయకులు భరత్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు మల్లె పోగు రాజు, హేమంత్, నర్సింగ్ రావు, బి.రాజు, క్రాంతి మాదిగ, సతీష్ మాదిగ, ఈ.చంటి, ఎం.అర్జున్, ఎం.రాజు, ఈ.ప్రశాంత్, ఈ.నాగరాజ్, ఎం.మల్లేష్, కె.లింగయ్య, ఈ.సునీల్, ఎం.వీరన్న, ఎం.వెంకటేష్, ఎం.మహేష్, పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మునుగోడు మైనార్టీ నాయకుడు రహీం షరీఫ్



**మునుగోడు, ఆగస్టు 19 జర్నలిస్ట్ డైరీ**
తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకుడు ఎండి రహీం షరీఫ్ ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో జరిగిన ఈ భేటీలో కొండా సురేఖ గారికి రహీం షరీఫ్ పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రహీం షరీఫ్ మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపిస్తున్న చొరవ అభినందనీయమని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఆమె మరిన్ని సేవలందించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.మునుగోడు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, మైనార్టీల సంక్షేమానికి తాము చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ ఫోటోగ్రఫీ దేహయాత్ నగర్‌లో జెండా ఆవిష్కరణ




**మునుగోడు ఆగస్టు 19: జర్నలిస్ట్ డైరీ**
ప్రపంచ ఛాయాగ్రహణ దినోత్సవాన్ని (వరల్డ్ ఫోటోగ్రఫీ డే) పురస్కరించుకుని హయాత్ నగర్ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ జాల జంగయ్య హాజరై జెండాను ఎగురవేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రముఖ నాయకులు మైల చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమైనదని, ప్రతి జ్ఞాపకాన్ని నిలిపి ఉంచేది వారేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానిక ఫోటో మరియు వీడియో గ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**నాగోల్ ఆగస్టు 19 (వనజఅప్డేట్స్)**
మల్కాజిగిరి సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి..




నాగోల్: సైబర్ జాగరూకత దివస్ సందర్భంగా నాగోల్ పోలీస్ స్టేషన్‌లో సీనియర్ సిటిజన్లకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ అరెస్ట్ మోసాలు, పెట్టుబడుల పేరుతో జరిగే మోసాలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మోసాలు, ఓఎల్ఎక్స్ మోసాలు, ఆన్‌లైన్ షాపింగ్, కస్టమర్ కేర్ పేరుతో మోసాలు, రుణాల పేరుతో మోసాలు, మ్యాట్రిమోనియల్ మోసాలు, టిప్‌లైన్ కేసులు, ఆన్‌లైన్ భద్రత, సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు, ఓటీపీ--యూపీఐ మోసాలు, ఫిషింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఇంటర్నెట్‌ను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు.కార్యక్రమంలో సుమారు 60 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు. మల్కాజిగిరి సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, ఏసీపీ శివశంకర్ గౌడ్, నాగోల్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ, ఎస్ఐలు పి. శివ నాగ ప్రసాద్, మమతారెడ్డి పాల్గొని సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## హరీష్ రావు హౌస్ అరెస్ట్‌ను ఖండించిన ఆదర్శ్ రెడ్డి



**జర్నలిస్ట్ డైరీ ఆగస్టు 19 పటాన్‌చెరు:**
సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రి సందర్శనకు సిద్ధమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావును హౌస్ అరెస్ట్ చేయడాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆసుపత్రిలోని వాస్తవాలు బయటపడతాయనే భయంతోనే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మేట్టు కుమార్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావును కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిమ్స్ ఆసుపత్రిని సరైన సౌకర్యాలు లేకుండానే హడావుడిగా ప్రారంభించారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు.

## చౌటుప్పల్ సిఐని ఘనంగా సత్కరించిన మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్




**చౌటుప్పల్ ఆగస్టు 19:- జర్నలిస్ట్ డైరీ**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ రూరల్ కు నూతనంగా వచ్చిన సిఐ డి సతీష్ రెడ్డి నీ బిఆర్ఎస్ పార్టీ సింగారం మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ సమక్షంలో శాలువాలతో, బుధవారం సిఐని డి సతీష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరటోని గూడెం నేరటి మల్లేష్ యాదవ్, వార్త నివేదన, బాలు టీవీ రిపోర్టర్ కుర్మతి రమేష్ ఉన్నారు.

## జ్ఞాపకాలను బంధించి అద్భుతాన్ని చూపెట్టేది ఫోటో గ్రాఫర్

**- ఎస్ఐ సీత పాండు**

**ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు**



**సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 19:- జర్నలిస్ట్ డైరీ**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ మండల అధ్యక్షుడు గంగాపురం సాయి గౌడ్ అధ్యక్షత వహించారు. వేడుకల్లో భాగంగా కెమెరాను సృష్టించి, ఫోటోగ్రఫీ రంగానికి పునాది వేసిన పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎస్ఐ సీత పాండు జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం వినోదానికే కాకుండా, నేర పరిశోధనలో, సమాజంలోని సంఘటనలను వెలుగులోకి తెచ్చేందుకు కెమెరా ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. ఈ వేడుకలలో ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు పాలకూర్ల యాదయ్య గౌడ్, ఎస్.కే పాషా, మండల ప్రధాన కార్యదర్శి మందుగుల సాయి కిరణ్, మండల నాయకులు కొండ శ్రీకాంత్, చిలువేరు శంకర్, నీళ్ల రాజు, మొగుదాల ప్రదీప్, గడ్డం రాజు, బాకారం నాగార్జున, సోను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కు వినతి



**నారాయణఖేడ్,ఆగస్ట్ 19 జర్నలిస్ట్ డైరీ**
ఫోటో మరియు వీడియో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నారాయణఖేడ్ డివిజన్ ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్.ఉమా హారతికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫోటో,వీడియో గ్రాఫర్ల సభలు,సమావేశాలు నిర్వహించుకునేందుకు,సమస్యలు చర్చించుకునేందుకు సంఘ భవనం మంజూరు చేయాలని కోరారు.అంతకుముందు మంగల్ పేట్ భవానీమాత ఆలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





**నారాయణఖేడ్,ఆగస్ట్ 19జర్నలిస్ట్ డైరీ**
ఖేడ్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న స్వయంభు హనుమాన్ పాద మందిర నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ బుజ్జి,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్,నాయకులు అభిషేక్ శెట్కార్,ర్యాకల గోపాల్,అంబదాస్,ముజమ్మిల్,రవి తదితరులు ఉన్నారు.

## శుభ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్,ఆగస్ట్ 19 ప్రభ:**



పెద్దశంకరంపేట్,నారాయణఖేడ్ మండలాలలో బుధవారం జరిగిన పలు శుభ కార్యక్రమాలలో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపాలిటీకి చెందిన పరమహంస రాజప్ప కుమారుని,పెద్దశంకరంపేట్ మండలం జూకల్ గ్రామానికి చెందిన దుర్గారెడ్డి మనుమని వివాహానికి,ఖేడ్ పట్టణానికి చెందిన నరేష్ యాదవ్ నూతన గృహప్రవేశానికి,నిజాంపేట్ మండలం జంబికుంటకు చెందిన మామిడి మహేష్ కుమారుని నామకరనోత్సవ కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఆయనతో పాటు ఆయా కార్యక్రమాలలో ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్,మున్సిపల్ కౌన్సిలర్ విజయ్ బుజ్జి,మాజీ ఎంపిపి జంగం శ్రీనివాస్,నజీబ్,అభిషేక్ శెట్కార్,ముజమ్మిల్, అంబదాస్,ర్యాకల గోపాల్,మచ్చేందర్, సాయిలు, సత్యనారాయణ,సురేష్ గౌడ్,సామెల్,చాంద్ పాష,అశోక్, సాయిబాబా,రతన్, విట్టల్,సంజీవ్ రెడ్డి, నవాజ్ రెడ్డి,మాణిక్ రెడ్డి,మామిడి సాయులు, నర్సింహారెడ్డి, వెంకటేశం తదితరులు ఉన్నారు.

## బిజినెస్

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్..
# సెన్సెక్స్ 325 పాయింట్లు పతనం..

**- నిఫ్టీ వరుసగా ఏడో రోజూ లాస్**

భారత స్టాక్ మార్కెట్ బుధవారం నష్టాల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 325 పాయింట్లు నష్టపోగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 76 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ వరుసగా ఏడో సెషన్‌లో కూడా నష్టపోవడం గమనార్హం. సెన్సెక్స్ ఉదయం 77,218.05 పాయింట్ల వద్ద నష్టాల్లోనే ప్రారంభమైంది. ఆ తర్వాత రోజంతా ట్రేడింగ్ నష్టాల్లోనే కొనసాగింది. సెన్సెక్స్ గరిష్టంగా 77,347.81 పాయింట్లను చేరి, కనిష్టంగా 76,822.89 పాయింట్లకు చేరింది. రోజులో సగటున 524.92 పాయింట్లు నష్టపోయింది.చివరకు 325.78 పాయింట్ల (0.42 శాతం) నష్టంతో 76,909.68 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 76.60 పాయింట్లు (0.32 శాతం) నష్టపోయి 24,078.30 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ ఇలా నష్టాల బాటలో ముగియడం ఇది వరుసగా ఏడోసారి. మరోవైపు బ్రాడర్ మార్కెట్ కూడా నష్టాల్లోనే ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 2.59 పాయింట్లు (0.01 శాతం), బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్ ఇండెక్స్ 67.12 పాయింట్లు (0.73 శాతం) నష్టపోయింది. నిఫ్టీ ఐటీ షేర్లు 0.73 శాతం లాభపడగా, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ 0.55 శాతం, నిఫ్టీ ఆటో 0.27 శాతం నష్టపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, టైటాన్, సన్ ఫార్మా, కోటక్ బ్యాంక్ లాభాల్లో ముగిశాయి. వీటిలో హెచ్‌సీఎల్ టెక్ షేర్లు 1.73 శాతం లాభపడ్డాయి. మరోవైపు పవర్ గ్రిడ్, ఎల్ అండ్ టీ, ఐటీసీ, బజాజ్ ఫినాన్స్, హిందుస్తాన్ యునీలివర్ షేర్లు నష్టపోయాయి. వీటిలో పవర్ గ్రిడ్ షేర్లు 2 శాతం నష్టాలు చవిచూశాయి. డాలర్‌తో రూపాయి స్వల్పంగా.. 2 పైసలు తగ్గింది. 95.76 వద్ద కొనసాగింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 91 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,368 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




# మారుతి మరింత ప్రియం



**న్యూఢిల్లీ,**
మారుతి సుజుకీ కొనుగోలుదారులకు షాకిచ్చింది. అన్ని రకాల మాడళ్ల ధరలను రూ.30 వేల వరకు పెంచుతున్నట్టు తాజాగా ప్రకటించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో గ్రాండ్ విటారా, స్విఫ్ట్, బాలెనో మాడళ్లు రూ.10 వేల వరకు అధికం కానున్నాయి. కమోడిటీ ఉత్పత్తుల ధరలు భగ్గుమనడం, అంతర్జాతీయంగా నెలకొన్న నిరాశాజనక ఆర్థిక పరిస్థితుల కారణంగా ధరలను సవరించాల్సి వచ్చిందని పేర్కొంది.కంపెనీ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆల్టో కే10, ఎస్-ప్రెస్సో, సెలేరియో, వ్యాగన్‌ఆర్ మాడళ్లు రూ.2,500 వరకు అధికంకానుండగా, డీజైర్, టూర్ ఎస్ మాడళ్లు రూ.5 వేల నుంచి రూ.7 వేల లోపు అధికమయ్యాయి. వాటితోపాటు కమర్షియల్ వాహనాలైన సూపర్ క్యారీ, ఈకో మాడళ్లు రూ.2,500 వరకు పెరిగాయి. అలాగే ఎర్టిగా రూ.5-7,500 వరకు, బ్రెజ్జా రూ.5 వేల వరకు, ఈకో, సిఫ్ట్ మాడళ్లు రూ.5 వేల వరకు అధికంకానున్నాయి. గ్రాండ్ విటారా రూ.5 వేలు, ఫ్రాంక్స్ రూ.7,500, ఎక్స్‌ఎల్6 మాడల్‌ను రూ.5 వేల నుంచి రూ.7,500 వరకు అధికమైంది.

# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు బుధవారం భారీగా తగ్గాయి. వరుసగా పెరుగుతూ వచ్చిన పసిడి, వెండి ధరలకు నేడు కొంత ఊరట లభించింది. ముఖ్యంగా వెండి ధరలో భారీ తగ్గుదల నమోదైంది. దీంతో బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి తాజా ధరలు కొంత ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.920 తగ్గి రూ.1,54,970కి చేరింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.850 తగ్గి రూ.1,42,050 వద్ద కొనసాగుతోంది. బంగారం ధరలు తగ్గినప్పటికీ, ఆభరణాలు కొనుగోలు చేసే సమయంలో మేకింగ్ ఛార్జీలు, జీఎస్టీ వంటి అదనపు ఖర్చులు ఉంటాయని వినియోగదారులు గమనించాలి. ఇక వెండి ధర ఏకంగా రూ.5,000 తగ్గింది. దీంతో హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.2,50,000 వద్ద ఉంది. ఒక్కరోజులోనే ఇంత భారీగా ధర తగ్గడం మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది. వెండి కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి కూడా ఇది కొంత ఊరట కలిగించే అంశంగా చెప్పొచ్చు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డాలర్ విలువ, వడ్డీ రేట్లు, పెట్టుబడిదారుల డిమాండ్, దేశీయంగా డిమాండ్-సరఫరా వంటి అంశాల ఆధారంగా బంగారం, వెండి ధరలు రోజురోజుకూ మారుతూ ఉంటాయి. అందువల్ల నేడు ధరలు తగ్గినప్పటికీ రానున్న రోజుల్లో మళ్లీ పెరిగే అవకాశం కూడా ఉంటుంది. తెలుగు రాష్ట్రాల్లో నగరాన్ని బట్టి బంగారం, వెండి ధరల్లో స్వల్ప తేడాలు ఉండొచ్చు. అలాగే జువెలరీ షాపులను బట్టి మేకింగ్ ఛార్జీలు మారే అవకాశం ఉంది. కాబట్టి కొనుగోలు చేసే ముందు తాజా ధరను, తుది బిల్లును పరిశీలించడం మంచిది. మొత్తంగా బుధవారం హైదరాబాద్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గడం కొనుగోలుదారులకు కొంత ఊరటనిచ్చింది.



# డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో టీమిండియా

**-గాలే విజయంతో పెరిగిన పాయింట్ల శాతం**

**-భారత జట్టు ఫైనల్ రూట్ మ్యాప్ ఇదే**

గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో శ్రీలంకను 165 పరుగుల భారీ తేడాతో ఓడించిన టీమిండియా, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 ఫైనల్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. లండన్‌లోని 'ది ఓవల్' వేదికగా జరగనున్న ఫైనల్‌కు అర్హత సాధించే క్రమంలో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టుకు ఈ విజయం ఎంతో కీలకమైంది. గత ఏడాది నవంబర్‌లో స్వదేశంలో సౌతాఫ్రికా చేతిలో 0-2తో ఎదురైన ఓటమి తర్వాత భారత్‌కు ఇది తొలి టెస్టు సిరీస్ కావడం గమనార్హం. ఇటీవల అఫ్గానిస్థాన్ టెస్ట్ మ్యాచ్ ఆడినా.. అది డబ్ల్యూటీసీ లెక్కలోకి రాదు.ప్రస్తుత డబ్ల్యూటీసీ సైకిల్‌లో 10 టెస్టులు ఆడిన భారత్.. ఇప్పటివరకు ఐదు విజయాలు సాధించింది. గతేడాది అహ్మదాబాద్‌లో వెస్టిండీస్‌పై గెలిచిన తర్వాత టీమిండియాకు దక్కిన తొలి టెస్ట్ విజయం ఇదే. శ్రీలంకపై గెలవడంతో భారత్ పాయింట్ల పర్సంటేజ్ 48.14 నుంచి 53.33%కి ఎగబాకింది. పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా (77.77), సౌతాఫ్రికా (75.00), న్యూజిలాండ్ (72.22), బంగ్లాదేశ్ (66.67) తర్వాత భారత్ ప్రస్తుతం ఐదో స్థానంలో కొనసాగుతోంది. గాలేలో ఓటమి చవిచూసిన శ్రీలంక 33.33% పాయింట్లతో ఆరో స్థానానికి పడిపోయింది. టీమిండియా ఫైనల్ రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తే, భారత్ ముందు ఇంకా సుదీర్ఘమైన ప్రయాణముంది. శ్రీలంకతో ఆడబోయే రెండో టెస్టు తర్వాత, భారత జట్టు 2 టెస్టుల సిరీస్ కోసం కివీస్ గడ్డపై పర్యటించనుంది. ఆ తర్వాత స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే ప్రతిష్టాత్మక 5 టెస్టుల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీతో భారత్ డబ్ల్యూటీసీ మ్యాచ్‌లు ముగుస్తాయి. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో భారత్ ఇంకా 8 మ్యాచులు ఆడాల్సి ఉంది. ఫైనల్ చేరుకోవాలంటే భారత్ రాబోయే 8 టెస్టుల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరచాల్సి ఉంటుంది. మిగిలిన 8 టెస్టుల్లో భారత్ అన్నింటినీ గెలిస్తే వారి పాయింట్ల పర్సంటేజ్ గరిష్టంగా 74.07%కి చేరుకుంటుంది. అదే జరిగితే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా భారత్ నేరుగా టాప్-2లో నిలిచి ఫైనల్ చేరుతుంది. కనీసం 6 టెస్టుల్లో గెలిచినా కూడా ఫైనల్ రేసులో భారత్ నిలుస్తుంది.






## స్పోర్ట్స్

# టీమిండియా మైండ్ గేమ్ అదుర్స్!



శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ ఐదో రోజు ఆటలో టీమ్ ఇండియా యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ తన మైండ్ గేమ్‌తో లంక వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్వెల్లాను బోల్తా కొట్టించాడు. బ్యాటింగ్ చేస్తున్న డిక్వెల్లాను క్లోజ్ ఫీల్డింగ్ లో ఉన్న జైస్వాల్ మాటలతో రెచ్చగొట్టి పెద్ద షాట్ ఆడేలా టెంప్ట్ చేశాడు. జైస్వాల్ వేసిన ఈ మైండ్ ట్రాప్ లో పడిన డిక్వెల్లా ఆ మరుసటి బంతికే భారీ షాట్ ఆడబోయి వికెట్ పారేసుకున్నాడు.డిక్వెల్లా క్రీజులో ఉన్నప్పుడు జైస్వాల్ దగ్గరగా వచ్చి మాటల యుద్ధం స్టార్ట్ చేశాడు. "కమాన్ యార్, ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఎన్నో షాట్లు ఆడావు కదా, ఇప్పుడు ఏదైనా చూపించు. డీప్ స్క్వేర్ లెగ్ వైపు సిక్స్ కొట్టు" అని జైస్వాల్ రెచ్చగొట్టాడు. దీనికి డిక్వెల్లా రియాక్ట్ అవుతూ, "ఇప్పుడు అవసరం లేదు, నన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లు, అప్పుడు సిక్స్ కొట్టి చూపిస్తా" అని బదులిచ్చాడు. వెంటనే జైస్వాల్ స్పందిస్తూ "తప్పకుండా తీసుకెళ్తాం, నువ్వు ఒక్క సిక్సర్ కొట్టు, నిన్ను ఐపీఎల్ కు తీసుకెళ్లే బాధ్యత నాది" అని ఊరించాడు. ఈ మాటలతో ఏకాగ్రత కోల్పోయిన డిక్వెల్లా భారీ షాట్ కొట్టాలనే తొందరపాటులో పడ్డాడు. పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ వరుసగా సంధించిన షార్ట్ పిచ్ బౌన్సర్లలో ఒకదానిని ఆడే క్రమంలో బంతి ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతికి చిక్కింది. దాంతో లంక కీలక వికెట్ కోల్పోయింది. జైస్వాల్ తెలివిగా ఆడిన మైండ్ గేమ్ ఇండియాకు ఒక క్రూషియల్ బ్రేక్ త్రూ అందించింది. గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. భారత్ కు ఇది ల్యాండ్‌మార్క్ 600వ టెస్ట్ మ్యాచ్ కాగా, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత జట్టు 165 పరుగుల తేడాతో లంకను చిత్తు చేసి రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో అత్యంత కీలకమైన ఈ పోరులో యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ మ్యాచ్ మొత్తంలో 10 వికెట్లు పడగొట్టి విజయకేతనం ఎగురవేశాడు. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక, బుధవారం ఐదో రోజు పోస్ట్ లంచ్ సెషన్‌లో 77.4 ఓవర్లలో 206 పరుగులకే కుప్పకూలింది. తొలి ఇన్నింగ్స్ సెంచరీ హీరో సోనాల్ దినుష (84) మరోసారి టాప్ స్కోరర్ గా నిలిచాడు. రెండో టెస్టు కొలంబోలో ఈనెల 23 నుంచి జరుగుతుంది.

# పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించిన భారత్

హాకీ ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత్ అదిరిపోయే విజయం సాధించింది. బుధవారం జరిగిన పూల్-ఐ చివరి మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత జట్టు 5-3 తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. ఈ విజయంతో భారత్ టోర్నమెంట్‌లో తదుపరి రౌండ్‌కు అర్హత సాధించగా.. పాకిస్థాన్ ప్రపంచకప్ నుంచి నిష్క్రమించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే భారత్ దూకుడుగా ఆడింది. ఐదో నిమిషంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి భారత్‌కు శుభారంభం అందించాడు. ఆ తర్వాత 11వ నిమిషంలో అభిషేక్ అద్భుతమైన ఫీల్డ్ గోల్ చేయడంతో భారత్ ఆధిక్యం 2-0కు చేరింది. రెండో క్వార్టర్‌లోనూ భారత దాడులు కొనసాగాయి. 21వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ మరో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చి తన ఖాతాలో రెండో గోల్ నమోదు చేశాడు. అయితే వెంటనే పాకిస్థాన్ హన్నన్ షాహిద్ ద్వారా గోల్ సాధించి భారత్ ఆధిక్యాన్ని తగ్గించింది. 24వ నిమిషంలో అభిషేక్ మరోసారి గోల్ చేయడంతో భారత్ 4-1 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇదే సమయంలో పాకిస్థాన్ తరఫున సఫ్యాన్ ఖాన్ గోల్ చేయడంతో తొలి అర్ధభాగం ముగిసే సమయానికి భారత్ 4-2తో ముందంజలో నిలిచింది.మూడో క్వార్టర్‌లో భారత ఉపకెప్టెన్ హార్దిక్ సింగ్ పెనాల్టీ స్ట్రోక్‌ను గోల్‌గా మార్చాడు. దీంతో భారత్ ఆధిక్యం 5-2కు పెరిగింది. చివరి క్వార్టర్‌లో పాకిస్థాన్ పోరాటం కొనసాగించినప్పటికీ భారత రక్షణను పూర్తిగా ఛేదించలేకపోయింది. 46వ నిమిషంలో హన్నన్ షాహిద్ మరో గోల్ చేసినా.. చివరికి భారత్ 5-3తో విజయాన్ని ఖాయం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్, అభిషేక్ చెరో రెండు గోల్స్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. హార్దిక్ సింగ్ కూడా ఒక గోల్ సాధించాడు. పాకిస్థాన్ తరఫున హన్నన్ షాహిద్ రెండు, సఫ్యాన్ ఖాన్ ఒక గోల్ చేశారు.ఇంగ్లండ్‌తో 2-4 ఓటమి తర్వాత తదుపరి రౌండ్ చేరాలంటే భారత్‌కు ఈ మ్యాచ్ కీలకంగా మారింది. పాకిస్థాన్‌పై అద్భుత విజయంతో భారత్ పూల్-ఐలో రెండో స్థానంలో నిలిచి తదుపరి దశకు దూసుకెళ్లింది.





జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల

## వాయిదా వార్తలను ఖండించిన టీమ్




ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న సమయానికే సినిమా విడుదలవుతుందని స్పష్టం చేసింది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ - వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా పడుతుందంటూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ స్పందించింది. 'స్పిరిట్ విడుదలకు సంబంధించి ఎలాంటి మార్పు లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ఈ చిత్రాన్ని మార్చి 5, 2027న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# ఓటిటిలోకి శ్రీనివాస మంగాపురం





తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగుపెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.

## రాశీఖన్నా హాట్ షో..



# వియత్నాం టూర్‌లో సమంత, రాజ్ నిడుమోరు



టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం వియత్నాంలో తన భర్త, ప్రముఖ దర్శక-నిర్మాత రాజ్ నిడిమోరు తో కలిసి బేబీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే తాము మొదటి బిడ్డకు స్వాగతం పలకబోతున్న నేపథ్యంలో, ఈ ప్రత్యేకమైన క్షణాలను ఆస్వాదించేందుకు ఈ క్యూట్ కపుల్ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు. అక్కడి సుందరమైన ప్రదేశాలను చుట్టేయడంతో పాటు, పలు రకాల ఫన్ యాక్టివిటీస్‌లో సమంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే అక్కడి ప్రత్యేకమైన స్థానిక ఫుడ్‌ను టేస్ట్ చేస్తూ ఎంజాయ్ చేసిన వీడియోలు, ఫోటోలను ఆమె సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ బేబీమూన్ పిక్స్ మరియు వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా, టాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# రామ్‌చరణ్‌కు జోడీగా?

బ్లాక్‌బస్టర్ 'రంగస్థలం' తర్వాత రామ్‌చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న సినిమా కావడంతో '=జ 17' (వర్కింగ్ టైటిల్)పై షూటింగ్ ప్రారంభానికి ముందే అభిమానుల్లో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఈ సినిమాలో కథానాయికగా రష్మిక మందన్నా, రుక్మిణీవసంత్‌ల పేర్లు మొన్నటివరకూ బలంగా వినిపించాయి. తాజాగా ఈ జాబితాలోకి 'దురంధర్' బ్యూటీ సారా అర్జున్ కూడా చేశారు. ఈ సినిమాలో కథానాయికగా సారా దాదాపు ఖరారైనదంటూ ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. నిజానిజాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. వచ్చే నెలలో ఈ సినిమా పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించనున్నట్టు వినికిడి. హై ఓల్టేజ్‌స్టైలిష్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ నిర్మించనున్నది. దేవిశ్రీ ప్రసాద్ సంగీత దర్శకుడు



# రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్

అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బ్జడెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.




Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465